

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
సోమవారం 30 అక్టోబర్ 2023
www.navatelangana.com

ఎర్రజెండాను అసెంబ్లీకి పంపాలి

- దగాకోరు కేసీఆర్‌కు ఇవి చివరి గడియలు
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

8లో...



మిర్యాలగూడతో పాటు... వైరా ఇవ్వకపోతే విడిగానే పోటీ

- రెండు రోజుల్లో పొత్తులు తేల్చాలి...
- కాంగ్రెస్‌కు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని అల్టీమేటం

మెయిన్‌లో..



అయోమయం

సుడిగుండంలో కాంగ్రెస్ టికెట్

- ఆశావాహుల ఎదురు చూపులు
- రెండు సార్లు తప్ప చేసిన అధిష్టానం
- మూడోసారి చేయదనే నమ్ముతున్న శ్రేణులు
- కోరంకే ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్న పొంగులేటి
- బంజారాలకు ఇవ్వాలని పట్టుపడుతన్న ఆశావాహులు
- కోరంకు ఇస్తే స్థానిక కాంగ్రెస్ పార్టీలో తుఫాన్
- ఇండిపెండెంట్స్‌గా పోటీలో ఉంటామంటున్న నేతలు
- అసంతృప్తులపై కన్నేసిన బీఆర్ఎస్



నవతెలంగాణ-ఇల్లందు

కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ టికెట్ సుడిగుండంలో చిక్కుకున్నట్లు ఉంది. ముందు నుయ్యి వెనుక గొయ్యిలా అధిష్టానం పరిస్థితి ఉంది. రెండు విడతల్లో 100 మంది అభ్యర్థులను ప్రకటించిన అధిష్టానం ఇల్లందు టికెట్ పెండింగ్‌లో పెట్టింది. దీంతో పార్టీ ఆశావాహులు, నేతలు, కార్యకర్తలు, సామాన్య జనంలో సైతం నిరాశ ఏర్పడింది. ఉత్సాహంగా లేరు. కోరం, ఆశావాహుల మధ్య టికెట్ కోసం యుద్ధం నడుస్తోంది. నియోజవకవర్గలోని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మొరను పట్టించుకోవడంలేదు.

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఇల్లందులో 32 మంది నియోజకవర్గ నేతలు టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. సీఎం కేసిఆర్‌ను తీవ్రంగా విమర్శిస్తు బీఆర్ఎస్ పార్టీ నుండి మాజీ ఎంపి పొంగులేటి శ్రీనవాస్ రెడ్డి బయటకు వచ్చి జిల్లాలో తన వర్గాన్ని తయారు చేసుకున్నారు. ఇందులో భాగంగా జడ్పి ఛైర్మన్ కోరం కనయ్యను అక్కున చేర్చుకుని ప్రధాన అనుచరుడిగా చేశారు. రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కోరం కనకయ్యకు టికెట్ ఇవ్వాల్సిందేనని గత రెండు నెలలుగా అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రచార

మిగతా 4లో...



నేటి నుండి పోలింగ్ ప్రక్రియపై సిబ్బందికి శిక్షణ

- రెండు రోజులు పాటు నిర్వహణ
- ఎవరికీ మినహాయింపు లేదు
- ఎన్నికల అధికారి పి.రాంబాబు

నవతెలంగాణ-అశ్వారావుపేట

ఈ నెల 30 నుంచి వచ్చే నెల ఒకటవ తేదీ వరకు నిర్వహించనున్న పోలింగ్ ప్రక్రియ విధులకు కేటాయించిన పిఓ, ఏపీఓలకు నియోజకవర్గం కేంద్రం అయిన అశ్వారావుపేటలోని స్థానిక వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో సోమవారం జరిగే శిక్షణ తరగతులకు విధిగా హాజరుకావాలని నియోజక వర్గం ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ పి.రాంబాబు ఆదేశించారు. ఆదివారం ఆయన శిక్షణ ఇవ్వనున్న హాలు,బ్యాలెట్ బాక్సులు భద్రపరిచిన

మిగతా 4లో...

స్వేచ్ఛగా ఓటేయండి

- పోలీస్ శాఖ నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్‌లో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్

నవతెలంగాణ-చంద్రుగొండ



ఓటు హక్కును స్వేచ్ఛగా ధైర్యంగా వినియోగించుకోవాలని ఎన్నికల నియమావళిని గౌరవించాలని కొత్తగూడెం డీఎస్పి అబ్దుల్ రహమాన్ సూచించారు. ఆదివారం స్థానికంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొని ఎన్నికల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఎలక్షన్ ను కమిషన్ ప్రతి ఒక్కరూ గౌరవించాలని, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలన్నారు. అనవసరపు గొడవల్లో తల దూర్చితే ఎలక్షన్ కేసులు నమోదవుతాయని, బతికి ఉన్నంతకాలం బైండోవర్ చేయబడి ఉంటాయని హెచ్చరించారు. ఎలాంటి సభలు సమావేశాలు ఏర్పాటు చేయాలన్నా, కనీసం పార్టీ జెండాలు పట్టుకొని తిరగాలన్నా ఆర్వో అశ్వరావుపేట నుండి అనుమతి పొందాలన్నారు. సాధారణంగా గ్రామాలలో రాజకీయ కక్షలు, మనస్పర్ధలు ఉంటాయని కొంతమంది స్వార్థం కోసం ఉసిగొలుపుతారని, వాటి నుంచి జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎవరు కూడా నియమ నిబంధనలకు అతీతులు కారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఆఫీసర్ వెంకటేష్, జూలూరుపాడు సీఐ శ్రీనివాస్, నియోజకవర్గంలోని ఐదు మండలాల ఎస్ఐలు కేంద్ర బలగాల ఇన్‌స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.



పరాయి పాలనను తరిమికొడదాం..

- కందాళ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-తిరుమలయపాలెం

కష్టకాలంలో తోటి వారిని ఆదుకునేది స్థానికులేనని పరాయి వాళ్లు కాదని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని రాజారం గ్రామానికి చెందిన పలువురు వార్డు సభ్యులు, ఇతర పార్టీల కార్యకర్తలు సుమారుగా 25 మంది కుటుంబాలు ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో పరాయి పాలన తరిమికొట్టేందుకు కార్యకర్తలంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న, సర్పంచ్ బాణాల మదు సూధన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శాంతి కోసం సీపీఐ(ఎం) కృషి - ఘర్షణ కోసం కాంగ్రెస్

- 30 ఏండ్లు సర్పంచ్‌గా మాదినేని నారాయణ
- రాజకీయ ఘర్షణలకు, వివాదాలకు తావు లేదు
- గ్రామాభివృద్దే ధ్యేయంగా సాగిన పరిపాలన
- నాలుగేండ్లుగా గోవిందాపురం ఎల్ గ్రామంలో ఘర్షణలు

నవతెలంగాణ-బోనకల్

శాంతి కోసం సీపీఐ(ఎం) నాలుగేండ్లుగా కృషి చేస్తుంది. కాని అదే నాలుగేండ్ల నుంచి కాంగ్రెస్‌కు చెందిన ఉమ్మనేని రమేష్, ఉమ్మనేని బాబు ఘర్షణలు సృష్టిస్తున్నారు. సుమారు 40 ఏళ్ల నుంచి ఆ గ్రామంలో ఘర్షణలకు తావులేదు. కాని నాలుగేళ్ల క్రితం కాంగ్రెస్‌కు చెందిన ఉమ్మనేని బాబు సర్పంచిగా ఎన్నికయ్యారు. ఆయన కుమారుడు, యువజన కాంగ్రెస్ మధిర డివిజన్ ఉపాధ్యక్షుడు ఉమ్మనేని రమేష్ షాడో సర్పంచ్‌గా బయలుదేరాడు. రమేష్‌పై అనేక కేసులు అప్పటికే నమోదై ఉన్నాయి. నేర చరిత్ర కలిగిన రమేష్ గ్రామంలో ఘర్షణలకు కేంద్ర బిందువుగా మారాడు. దీంతో నాలుగేళ్ల నుంచి గ్రామపంచాయతీ పరిపాలన వదిలేసి ఘర్షణలకు కేంద్ర బిందువుగా మారుతూ గ్రామాన్ని అల్లకల్లోలం చేస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు. పట్టుమని 30 ఏళ్లు లేకపోయినా 20 ఏళ్ల నుంచే రమేష్ నేర స్వభావం కలిగిన వ్యక్తి కావటంతో ఆ పార్టీ అధినాయకులు చెప్పిన వినే పరిస్థితి లేకుండా పోయింది.

2018లో జరిగిన ఎన్నికలలో గోవిందాపురం ఎల్ గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్‌కు చెందిన ఉమ్మనేని బాబు ఎన్నికయ్యాడు. గ్రామ పాలకవర్గంలో మొత్తం పదిమంది సభ్యులకు గాను కాంగ్రెస్‌కు ముగ్గురు, సీపీఐ(ఎం) నుంచి ఏడుగురు ఎన్నికయ్యారు. ఉప సర్పంచ్‌గా సీపీఐ(ఎం)కి చెందిన కారంగుల చంద్రయ్య ఎన్నికయ్యాడు. గ్రామానికి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈ గ్రామానికి పోరుగడ్డగా పేరు ఉంది. ఆ తర్వాత కూడా అనేక ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటాలు జరిగాయి. ఈ పోరాటాల ఫలితంగా గ్రామానికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. సుమారు 30 ఏళ్ల పాటు సీపీఐ(ఎం)కి చెందిన సీనియర్ నాయకులు మాదినేని నారాయణ సర్పంచ్‌గా పనిచేశారు. ఈ 30 ఏళ్ల పాలన కాలంలో



గ్రామం ఎంతో అభివృద్ధి సాధించింది. రాజకీయ వైరం ఉన్నా ఏనాడు రాజకీయ ఘర్షణలు జరగలేదు. అనూహ్య పరిణామాల క్రమంలో కాంగ్రెస్ కు చెందిన ఉమ్మనేని బాబు సర్పంచిగా ఎన్నికయ్యాడు. దీంతో గ్రామంలో ఒక్కసారిగా ఘర్షణలు ప్రారంభమయ్యాయి. గ్రామ పాలకవర్గంలో ఏడుగురు సీపీఐ(ఎం)కి చెందిన వారు ఉండటం వలన ఏకపక్షంగా పరిపాలన చేయలేని పరిస్థితికి వెళ్ళింది. మెజార్టీ తీర్మానం ప్రకారం పరిపాలన చేయవలసి ఉంది. కాని సర్పంచ్ సమావేశాలు లేకుండానే, పంచాయతీ సమావేశాలు నిర్వహించినట్లు ఏకపక్షంగా దొంగ సంతకాలతో తీర్మానాలు చేసి పంచాయతీ నిధులను తన ఇష్టానుసారంగా దుర్వినియోగం చేస్తూ దోచుకుంటున్నారని సీపీఐ(ఎం)కి చెందిన పాలకవర్గం ఆరోపిస్తూ వచ్చింది. ఈ విషయంపై కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారులకు అనేకసార్లు ఫిర్యాదులు కూడా చేసింది. ఉన్నతాధికారులు వచ్చి విచారణ కూడా నిర్వహించారు. ఈ విచారణలో పంచాయతీ పాలకవర్గ సమావేశం లేకుండానే, దొంగ సంతకాలతో తీర్మానాలు చేసినట్లు, నిధులు దుర్వినియోగం, స్వాహా అయినట్లు అధికారుల విచారణలో కూడా వెల్లడైందని సీపీఐ(ఎం)కి చెందిన పాలకవర్గ సభ్యులు చెప్తున్నారు.

పంచాయితీలో తమకు అడ్డు వస్తున్నారనే నెపంతో స్వతహాగా నేర స్వభావం కలిగిన ఉమ్మనేని బాబు అప్పటికే అనేక కేసులు నమోదైన అతని కుమారుడు ఉమ్మనేని రమేష్ రాజకీయ ఘర్షణలకు, వ్యక్తిగత ఘర్షణలకు తెర లేపారు. ఉద్దేశపూర్వకంగా, కక్షపూరితంగా తండ్రి కొడుకులు రాజకీయ ఘర్షణలు సృష్టిస్తున్నా, సీపీఐ(ఎం)కు చెందిన పాలకవర్గ సభ్యులు, ఆ గ్రామ నాయకులు ఎంతో సహనం పాటిస్తూ వస్తున్నారు. గ్రామంలో అనేక అరాచకాలకు, దాడులకు, గ్రామపంచాయతీ పేరుతో అక్రమాలకు పాల్పడుతూ ఎంతో ప్రశాంతంగా ఉంటున్న గ్రామాన్ని ఉమ్మనేని రమేష్ మరల రాజకీయ వివాదాల్లోకి లాగాడు. అనేక సందర్భాలలో సీపీఐ(ఎం) నాయకులను రమేష్, బాబు వ్యక్తిగతంగా దూషిస్తూ సోషల్ మీడియాలో సైతం పోస్టింగులు పెట్టిన సహనం పాటించారు. చివరకు అనేక అక్రమ కేసులు పెట్టి సీపీఐ(ఎం) కార్యకర్తలను వేధింపులకు గురిచేసిన సహనం పాటించారు. వారి ఆగడాలపై అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేశారే తప్ప సీపీఐ(ఎం) నాయకులు, పాలకవర్గం ఏనాడు బాబు, రమేష్ లపై దాడులకు దిగలేదు. ఏనాడు కవ్వింపు చర్యలకు పాల్పడలేదు. గోవిందాపురం ఎల్ ఉన్నత పాఠశాలకు దాత స్థలం కేటాయింపులోనూ, ఆ పాఠశాలకు నిధుల మంజూరు కాగా ఆ నిధులతో పాఠశాల అదనపు గదుల నిర్మాణంలోనూ సర్పంచ్ అడ్డుకున్నారు. అదేవిధంగా పాఠశాలకు ఆటస్థలం కేటాయింపులోను అడ్డుకున్నారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణంలోనూ రాజకీయ పక్షపాతం చూపించారు. ఆయన సీపీఐ(ఎం) సహనం పాటిస్తూ వచ్చింది. సీపీఐ(ఎం) సహనాన్ని చేతకానితనంగా భావించిన కరుడుగట్టిన నేర స్వభావం కలిగిన బాబు, రమేష్ లు కనకదుర్గమ్మ అమ్మవారి పేరుతో ఊరేగింపు నిర్వహించి పథకం ప్రకారం సీపీఐ(ఎం) నాయకుల, కార్యకర్తలపై దాడులకు పాల్పడ్డారు. ఆ దాడులలో సీపీఐ(ఎం) కార్యకర్త ఎర్రబోయిన నాగేశ్వరరావుని కాంగ్రెస్ గుండాలు బాబు, రమేష్ పొట్టన పెట్టుకున్నారు. ఈ విధంగా కాంగ్రెస్ గుండాలు ప్రశాంతంగా ఉన్న గ్రామంలో రాజకీయ హత్యలకు తెరలేపారు. ప్రస్తుతం గ్రామంలో ఏరోజు, ఏ సమయంలో ఎటువంటి గొడవలకు ఆజ్యం పోస్తారేమోనని గ్రామ ప్రజలు భయాందోళన చెందుతున్నారు.



విద్యార్థి పైచదువులకు లయన్స్ క్లబ్ ఆర్థిక సాయం

నవతెలంగాణ-వైరా

అనాధ విద్యార్థుల పైచదువులకు వారి అవసరాన్ని బట్టి లయన్స్ క్లబ్ వైరా చేయూతనిస్తుందని లయన్స్ క్లబ్, వీడీజీ II నంబూరు మధు, గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. ఆదివారం వైరాలోని పుతుంబాక ఇంద్రాణి కృష్ణమూర్తి ఇంటి వద్ద క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. తల్లితండ్రులు లేని అనాధ విద్యార్థి బానోత్ వంశీ గత ఏడు సంవత్సరాలుగా పుతుంబాక ఇంద్రాణి అందిస్తున్న ఆర్థిక సహకారంతో బీఫార్మసీ పూర్తిచేసుకుని నేడు ఉన్నత చదువు మెడికల్ డీకోడింగ్‌కు అవసరమైన ఫీజు రూ.65,000 కాగా, పుతుంబాక ఇంద్రాణి రూ.40,000 అందించగా, మిగతా మొత్తాన్ని క్లబ్ సభ్యుల సహకారంతో విద్యార్థి వంశీకి అందించారు. ఈ కార్యక్రమంలో జీఎంటీ కోఆర్డినేటర్ యూ. శ్యాంబాబు, రీజన్ చైర్పర్సన్ లగడపాటి ప్రభాకర్, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, కొమిరిశెట్టి శ్రీధర్, వజినేపల్లి చక్రవర్తి, చింతోజు సీత, కన్యదారి శ్రీను, హనుమాయమ్మ, చెరుకూరి వాసవి, తదితరులు పాల్గొన్నారు.

సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఎర్రుపాలెం



రాష్ట్రంలో నవంబర్ 30 వ తేదీన నిర్వహించే సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికలలో మధిర నియోజక వర్గం నుండి సీపీఐ(ఎం) అభ్యర్థి పోటీ చేస్తారని దీనిపై చర్చించటానికి పార్టీ సభ్యులతో ఈనెల 31న ఏర్పాటు చేస్తున్న సన్నాహక సమా వేశాన్ని విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్ర మైన ఎర్రుపాలెం రామిశెట్టి పుల్లయ్య భవనంలో ఈ నెల 31 న మండల కమిటీ సభ్యులు, గ్రామశాఖ కార్యదర్శులు, పార్టీ సభ్యు లు, సానుభూతి పరులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు హాజరవుతారని తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు సభ్యులందరూ సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కేసీఆర్ సభను విజయవంతం చేయాలని ప్రచారం

నవతెలంగాణ-తల్లాడ

నవంబర్ 1న నిర్వహించే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే సండ్రతోనే సత్తుపల్లి నియోజకవర్గం అభివద్ధి సాధ్యం అవుతుందని, రాబోయే ఎన్నికల్లో సండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ధూపాటి భద్రరాజు, పట్టణ అధ్యక్షులు జీవీఆర్ పెరిక నాగేశ్వరరావు, షేక్ యూసుఫ్, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-తల్లాడ

జెడ్పీఎస్ఎస్ పూర్వ విద్యార్థి ప్రసాద్ ఇటీవల మరణించారు. ఆదివారం విషయం తెలుసుకున్న సహా విద్యార్థులు అతని భార్యను పరామర్శించి రూ. 30,500 యూనివర్సల్ కరస్పాండెంట్ పీకే.ప్రసన్న ద్వారా అందజేశారు. బోలే షావలి అనారోగ్యంతో ఇబ్బందులు పడుతుండగా అతనికి ఎనభై వేల రూపాయలు నగదు వైద్య ఖర్చు నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో నీలం కిరణ్, మొక్క సైదులు సుధారాణి, జంగాల సుభాషిని, జవ్వాజి నగేష్ చాంద్ పాషా, రంగారావు, రఘు, వెంకటేశ్వర్లు రాజా ,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిక

నవతెలంగాణ-ఖమ్మం

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మెన్, పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో ఖమ్మం రూరల్ మండలం కామంచికల్, ముత్యాలగూడెం, పాటివారిగూడెం గ్రామాలకు చెందిన సుమారు వందకుపైగా కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరాయి. వారందరికీ పొంగులేటి తన క్యాంపు కార్యాలయంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కూసుమంచి మండలం హీరామన్ తండాకు చెందిన సర్పంచ్ మూడు కోట్యా, వార్డు మెంబర్లు మూడు రవి, తేజావత్ బుజ్జి శ్రీనుతో పాటు మరికొంత మంది బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు ఆధ్వర్యంలో చేరిన వీరందరికీ పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం ఎస్ఆర్ కన్వెన్షన్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కూసుమంచి మండలంలో పలువురు అధికార పార్టీ నాయకులు, వార్డు సభ్యులు బీఆర్ఎస్‌కు షాక్ ఇచ్చారు. లాల్ సింగ్ తండాకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు భూక్య కృష్ణమూర్తి, కోటేష్, నరేష్, కోట్యా ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మంలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పాలేరులో షర్మిల పోటీ

వైతెపా అధికార ప్రతినిధి పిట్టా రాంరెడ్డి

నవతెలంగాణ-ఖమ్మం రూరల్

వైఎస్సార్ టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల పాలేరు ప్రజలకు గతంలో ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గం నుంచి పోటీ చేయడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్టా రాంరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురంలోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన పార్టీ పాలేరు నియోజకవర్గ ముఖ్య నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం ఆయన మాట్లాడుతూ.. పాలేరు నుంచి అత్యధిక మెజార్టీతో షర్మిల గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పాలేరు నియోజకవర్గంలో పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇద్దరూ కాంట్రాక్టర్లేనని... షర్మిల ప్రజా నాయకురాలని వివరించారు. షర్మిల పాలేరులో పోటీ చేస్తే 5 వేల ఓట్లు కూడా రావు అన్న నాయకులకు దిమ్మతిరిగేలా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వ్యాపార, రాజకీయ బిక్ష



పెట్టింది వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబమని గుర్తు చేశారు. ఆ కుటుంబ సభ్యురాలు, వైఎస్ఆర్ తనయ షర్మిల పాలేరులో పోటీచేస్తానని ప్రకటిస్తే ఆమెపైనే పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ తరుపున టికెట్ తెచ్చుకొని పోటీ చేసే సాహసం ఎలా చేస్తావని శ్రీనివాసరెడ్డిని ప్రశ్నించారు. సీట్లు సర్దుబాటు కాకపోవడంతో ఒంటరిగానే పోటీ చేయాలని నిర్ణయించినట్లు వివరించారు. పొత్తుల పేరుతో నాలుగు నెలలు కాలయాపన చేసిన కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో తగు రీతిలో బుద్ధి చెప్పాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైయస్సార్ టిపి మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు గడిపల్లి కవిత, నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు వెంకయ్య, వైవి రెడ్డి, పాప్యా నాయక్, సత్యనారాయణ జిల్లా నాయకులు రాము, నంద్యాల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మధిర ముస్లిం ఐక్య సంఘం కమిటీల ఎన్నిక

నవతెలంగాణ-మధిర

మధిర నియోజకవర్గస్థాయి ముస్లిం ఐక్య సంఘం కమిటీ సమావేశం మధిర మార్కెట్ యార్డ్‌లో ఆదివారం జనాబ్ మౌలానా షేక్ ముజాహిద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముస్లిం ఐక్య సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులుగా జనాబ్ మౌలానా షేక్ ముజాహిద్, ఉపాధ్యక్షులుగా జనాబ్ షేక్ హుస్సేన్‌ను, నాలుగు మండలాలకు అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంఘం బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఖమ్మం

నగరంలోని 15వ డివిజన్‌లోని అలిపురం, కొత్తగూడెం నుండి 150 కుటుంబాలు ఆదివారం నాయకులు భీరెడ్డి నాగచంద్రారెడ్డి అధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి పువ్వాడ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుడా చైర్మెన్ విజయ్ కుమార్, భీ రెడ్డి నగాచంద్రారెడ్డి, జిల్లా యువజన నాయకులు గాదె అనిల్ కుమార్, రావూరి రాజేష్, మోరిమేకల కోటయ్య, మోరిమేకల నాగేశ్వర రావు, బొమ్మ శెట్టి లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో ఉచిత వైద్య, డయాబెటిక్ శిబిరం

ములకలపల్లి : మండలంలోని గిరిజన గ్రామం రాసన్నగూడెంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని క్లబ్ అధ్యక్షుడు కేదారేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, వైద్య సదుపాయాలు అందుబాటులో లేని గిరిజన గ్రామాల్లో మా క్లబ్ ఉచిత వైద్యశిబిరాలు, డయాబెటిక్ శిబిరాలు నిర్వహిస్తుందని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో వైద్యులు సత్యనారాయణరాజు 78 మందికి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం డయాబెటిక్, బీపీ పరీక్షలు చేశారు. ఈ శిబిరంలో క్లబ్ సభ్యులు చిట్లూరి రంజిత్, కుంజ జగన్, పంచాయతీ సర్పంచ్ గణపతి, శరత్,, గ్రామస్థులు పాల్గొన్నారు.

నన్ను ఆశీర్వదించండి

లింగాల కమల్ రాజు

నవతెలంగాణ-మధిర

బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు ఆదివారం మండల ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ దాచేపల్లి ముత్యాలును కలిశారు. ఎమ్మెల్యేగా విజయం సాధించే విధంగా నన్ను ఆశీర్వదించండని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కమల్ రాజుని ముత్యాలు ఘనంగా సత్కరించి శుభాశీస్సులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విద్యాలతా వెంకటరెడ్డి, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కనుమూరు వెంకటేశ్వరరావు, కపిలవాయి జగన్ మోహన్ రావు ఉన్నారు.

నేటి నుండి పోలింగ్ ప్రక్రియపై..

మొదటి పేజీ తరువాయి

స్ట్రాంగ్ రూం లను తనిఖీ చేసారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియపై పిఒ, ఏ.పి.ఓ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, విధులు కేటాయించిన సిబ్బందికి ఇప్పటికే సమాచారం అందించామని,ఎలాంటి మినహాయింపు లేదని,తప్పని సరిగా శిక్షణా తరగతులకు హాజరుకావాలని ఆయన స్పష్టం చేశారు.విధులకు గైర్హాజరైనట్లయితే ఎన్నికల సంఘ నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఉదయం 8.45 గంటలకు నిర్దేశించిన సమయంలోగా పీ.వోలు, ఏ.పీ.వోలు వారికి కేటాయించిన శిక్షణ కేంద్రాలకు చేరుకోవాలని ఆయన సూచించారు. అశ్వారావుపేట లో నిర్వహించే శిక్షణా తరగతులకు సోమవారం పి.ఒలు 116, ఎ.పి.ఒ లు 164 మొత్తం 280 మంది హాజరు కావాలని,అలాగే మంగళవారం పి.ఒ లు 151 మంది,ఎ.పి.ఒ లు 123 మంది 274 మంది హాజరు కావాలని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు చాలా విలువైనదని,అలాంటి బృహత్తరమైన ఎన్నికల ప్రక్రియకు విధుల నిర్వహణలో మీరందరు భాగస్వాములు అవుతున్నందుకు అభినందిస్తున్నామని అన్నారు. ఆర్డర్ కాపీ జిరాక్స్, ఓటర్ ఐడి కార్డ్ జిరాక్స్ తప్పనిసరిగా వెంట తెచ్చుకుని పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధిత అధికారులకు అందజేయాలని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ఎ.ఆర్.ఒ,తహశీల్దార్ క్రిష్ణ ప్రసాద్ ఉన్నారు.

సీపీఐ(ఎం) సానుభూతిపరురాలు లక్ష్మి మృతి

నివాళులర్పించిన పార్టీ నేతలు

నవతెలంగాణ ముదిగొండ



మండల పరిధిలో చిరుమర్రి గ్రామానికి చెందిన సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బండి రమేష్, అక్క పార్టీ సానుభూతిపరాలు కేతినేని లక్ష్మి (68) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బండి రమేష్, వై విక్రమ్ లక్ష్మీ మృతదేహాన్ని సందర్శించి పుష్పగుచ్చాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. లక్ష్మీ మృతికి సంతాపాన్ని వ్యక్తం చేస్తూ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వారు తెలిపారు. లక్ష్మికి భర్త వెంకటేశ్వరరావు, ఇద్దరు కుమారులు ఉండగా వీరిలో భర్త వెంకటేశ్వరరావు, రెండవ కుమారుడు దిలీప్ గతంలో అనారోగ్యంతో మృతి చెందారు. పెద్ద కుమారుడు అప్పారావు సిపిఐ(ఎం) పార్టీలో కొనసాగుతున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు బండి పద్మ, బివికె చైర్మన్ వెనేగండ్ల శ్రీనివాసరావు, వాసిరెడ్డి వీరభద్రం, శ్రీమన్నారాయణ,చిరుమర్రి సిపిఐ (ఎం) గ్రామ శాఖ కార్యదర్శి సామినేని రామారావు,నాయకులు బండి శేఖర్,సామినేని రాంబాబు,చావగాని మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

అయోమయం

మొదటి పేజీ తరువాయి

కమిటీ కో ఛైర్మన్‌గా ఉన్న పొంగులేటి మాట కాదనలేకపోతున్నారు. ఇక్కడ కోరంకు టికెట్ ఇవ్వడం నియోజకవర్గ నేతలకు అస్సలు ఇష్టంలేదు. దీంతో సుడిగుండంలో కాంగ్రెస్ టికెట్ చిక్కుకున్నట్లైంది. ఎప్పుడు ఎవరికీ టికెట్ బయటకు వస్తుందదోనని పార్టీ శ్రేణులు ఎదురు చూస్తున్నారు.

ఇద్దరిని గెలిపిస్తే బీఆర్ఎస్‌లోకి జంప్

1972లో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంగా సుబ్బారావు గెలిచారు. 42 సంవత్సరాల వరకు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలవలేదు. 2014 ఎన్నికల్లో కోరం కనకయ్య కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై గెలిచారు. 42 ఏండ్ల అనంతరం గెలిచామనే ఉత్సాహం కాంగ్రెస్ కార్యాకర్తలో మరువకముందే సిఎం కేసిఆర్ సమక్షంలో కోరం టీఆర్ఎస్‌లో చేరారు. 2018 ముందస్తు ఎన్నికల్లో టిడిపి నుండి వచ్చిన హరిప్రియకు కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది. స్థానిక నేతలు వద్దని అధిష్టానంపై ఒత్తిడి తెచ్చారు. వారి ఆదేశాలతో హరిప్రియ గెలుపు కోసం కృషి చేశారు. అనంతరం కేసిఆర్ సమక్షలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మళ్ళీ కోరం కనయ్య టికెట్ కోసం రావడంతో కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహంగా ఉన్నారు. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఇరువురికి టికెట్ ఇవ్వవద్దని మొత్తుకున్నా అధిష్టానం పట్టించుకోలేదని శ్రేణులు అంటున్నారు. రెండుసార్లు అధిస్టానం తప్పు చేసిందని మూడవ సారి మళ్ళీ బయటవారికి టికెట్ ఇచ్చి తప్పు చేయదనే విశ్వాసంతో శ్రేణులు ఉన్నారు. సమస్య అధిస్టానం దృష్టిలో పడటానికి ఆశావాహులు తమ మద్దతుదారులతో కలిసి ఏకంగా ఢిల్లీలో ఏఐసిసి కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. దీంతో టికెట్ డైలామాలో పడింది.

బంజారాలకు ఇవ్వాలని పట్టుపడుతన్న ఆశావాహులు

ఈ సారి బంజారాలకు టికెట్ ఇవ్వాలని నియోజకవర్గ పార్టీ నేతలు పట్టుపడుతున్నారు. మళ్ళీ కోరం కనయ్యకు టికెట్ ఇస్తే ఓడితె అధిష్టానానిదే బాధ్యతని హెచ్చరిస్తున్నారు. ఇండిపెండెంట్‌గా పోటీ చేసి అభ్యర్థిని ఓడగొతామని శపథం పడుతున్నారు. నియోజకవర్గంలోని కామేపల్లి, టేకులపల్లి, గార్ల, బయ్యారం, ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మంచి పట్టుంది. జెడ్‌పిటీసి, సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, వార్డు మెంబర్లు అనేకమంది ఉన్నారు. ప్రస్తుత దశలో రాష్ట్ర వ్యాపితంగా మంచి ఊపు వస్తోంది. కోరం కనయ్య, హరిప్రియలు కాంగ్రెస్ పార్టీలో గెలిచి బీఆర్ఎస్‌లో చేరడమే కాకుండా తమను పోలీస్ కేసుల్లో ఇరికించారని బీఆర్ఎస్‌లో చేరాలని ఒత్తిడి తెచ్చారని, మానసిక క్షోభకు గురిచేశారని గుర్రుగా ఉన్నారు. భయంభయంగా 9ఏండ్లు నెట్టుకొచ్చామని నాటి సంఘటలను నెమరువేసుకుంటున్నారు శ్రేణులు.

ఇండిపెండెంట్స్‌గా పోటీలో ఉంటామంటున్న నేతలు

అధిష్టానం కోరం కనయ్యకు టికెట్ ఇస్తే ఇండిపెండెంట్‌గా పోటీలో ఉంటామని అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేసుకొన్న చీమల వెంకటేశ్వర్లు, కొందరు నేతలు నవతెలంగాణతో అన్నారు. దరఖాస్తు చేసుకున్న 32లో ఎవరికి టికెట్ ఇచ్చినా భూజస్కందాలపై మోస్తు గెలిపిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో గెలిచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిని ఏట్టిపరిస్దితిలోను గెలవనివ్వం అని అన్నారు. స్థానిక బంజారాలకే ఇల్లందు టికెట్ ఇవ్వాలని అధిస్టానాన్ని కోరారు.

హామీలు నెరవేరుస్తేనే ఓట్లడుగుతా..!

- కాంగ్రెస్ రాగానే జనవరిలోనే ఆర్ సీసీ వాల్ నిర్మాణం
- ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కాలనీకి రోడ్లు, డ్రెయిన్ లు
- కాంగ్రెస్ ను మించిన లౌకిక పార్టీ మరొకటి లేదు..
- నాల్గో తరగతి ఉద్యోగుల కాలనీ ఆత్మీయ సమ్మేళనంలో
- పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ క్రైస్తవ సోదరుల ప్రార్థన



నవతెలంగాణ - ఖమ్మం రూరల్:

" ఒక్కసారి ఎమ్మెల్యే అయితే చాలు.. అంతటితో ఆగిపోదాం అనుకునే మనస్తత్వం మీ శీనన్నది కాదు.. ఓట్లేసి గెలిపించిన ప్రజలను అట్టిపెట్టుకొని.. ఇచ్చిన హామీలను నెరవేర్చాకే మళ్లీ మీ మధ్యకు వస్తాను " అని కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గం అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాటిచ్చారు. ఖమ్మం రూరల్ మండలం కరుణగిరి సమీపంలోని ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కాలనీలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. 20 ఏళ్ల క్రితం ఏర్పడిన నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీలో మౌలిక సదుపాయాలు కూడా లేవని, స్థానిక ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని కాలనీవాసులు పొంగులేటి దష్టికి తీసుకువచ్చారు. మొన్నటి మున్నేరు వరద ముంపుతో తాము పడిన ఇబ్బందులను ఏకరువు పెట్టారు. దీనిపై స్పందించిన పొంగులేటి " రాబోయేది ఇందిరమ్మ రాజ్యం.. కాంగ్రెస్ ప్రభుత్వం.. మీ అందరి ఆశీర్వాదంతో నేను పాలేరు ఎమ్మెల్యేగా ఎన్నికవుతా.. డిసెంబర్ లోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది. ఆ వెంటనే జనవరిలోనే ఆర్ సీసీ వాల్ నిర్మాణం చేపడుతాం.. ఖమ్మం శివారులో గత ప్రభుత్వం నిర్మించిన చెక్ డ్యాం కారణంగానే మున్నేరు ముంపు తీవ్రత అధికంగా ఉంది. ఖమ్మం శివారు వరకు మున్నేరుపై ఎక్కడ చెక్ డాములు లేకుండా... బ్యాక్ వాటర్ పోటెత్తకుండా ఆర్‌సీసీ వాల్ నిర్మాణం చేపడతామని" అన్నారు. ఖమ్మం నగరానికి ఆనుకొని ఉన్నా కనీస వసతులకు కూడా నోచుకోకుండా ఉన్న నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీలో తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన వెంటనే సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల ఏర్పాటు, తదితర సౌకర్యాలు మెరుగుపరుస్తానని హామీ ఇచ్చారు. ఈ ఒక్కసారి ఎమ్మెల్యే అయ్యి ఆగిపోవాలని తాను అనుకోవడం లేదని, ప్రజాసేవ చేసుకునే వయసు తనకెంతో ఉందని అందుకే మరో మారు మిమ్మల్ని ఓటు అడగాల్సి వస్తే.. ఇచ్చిన హామీలు నెరవేర్చాకేనన్నారు. " సర్వ కుల, మత సమ్మిళితంగా ఉన్న నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీ వాసులకు నా విజ్ఞప్తి ఒక్కటే... బీఆర్ఎస్ కు ఓటేస్తే బిజెపికి ఓటేసినట్లే.. కాంగ్రెస్ ను మించిన లౌకిక పార్టీ మరొకటి లేదనే విషయాన్ని గుర్తెరిగి ఓటేయాల్సిందిగా " విజ్ఞప్తి చేశారు. స్థానిక పాస్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయాన్ని, రాష్ట్రంలో కాంగ్రెస్ మెజార్టీ స్థానాలు సాధించాలని కాంక్షిస్తూ ప్రార్థన చేశారు. ఈ సమ్మేళనంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబీ స్వర్ణకుమారి తదితరులు మాట్లాడారు. ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కాలనీ వాసులంతా పొంగులేటి కి మద్దతు తెలియజేశారు.

సుతారి మేస్త్రీ నాగేశ్వరరావు మృతి

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లిలోని భరత్‌నగర్‌కాలనీకి చెందిన సుతారి మేస్త్రీ చెవుల నాగేశ్వరరావు(54) శనివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. మృతునికి భార్య రాములమ్మ, ముగ్గురు కుమారులు సందీప్, సాయిరాం, రామకృష్ణలు ఉన్నారు. మృతదేహాన్ని వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ సందర్శించి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ పర్యటన

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ ఆదివారం పర్యటించారు. ఉసిరికాయలపల్లిలో జరిగిన వేడుకలో పాల్గొన్నారు. కారేపల్లిలో సుతారి మేస్త్రీ చెవుల నాగేశ్వరరావు మృతదేహానికి నివాళ్లు అర్పించారు. ఉసిరికాయలపల్లి, గిద్దవారిగూడెం గ్రామాలలో పర్యటించి ప్రముఖులను కలిసి మద్దతును కోరారు. ఈసందర్భంగా బానోత్ మదన్‌లాల్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజల స్థితిగతులు తెలిసిన నేత అని, దానికి అనుగుణంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, ఎంపీటీసీ జడల వసంత, ఉప సర్పంచ్ మనిగొండ నాగేశ్వరరావు, నాయకులు ఎస్‌కె.గౌసుద్దీన్, పాల్గొన్నారు.

రాజ్యాంగం, రిజర్వేషన్ల పరిరక్షణకు 4న జరిగే చలో ఢిల్లీ

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

కోటి సంతకాలతో దళితుల సమస్యలపైన రాష్ట్రపతికి మెమోరాండం ఇస్తున్న సందర్భంగా ఆదివారం స్థానిక త్రీ టౌన్ ప్రాంతంలోని శ్రీనివాస నగర్ లో కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ లు కలిసి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, సామాజిక న్యాయం, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని దేశవ్యాప్తంగా పకడ్బందీగా అమలు చేయాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 4న జరిగే చలో ఢిల్లీని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రా శ్రీనివాస రావు, కెవిపిఎస్ జిల్లా నాయకులు ఎస్కే.సైదులు, ప్రజా సంఘాల నాయకులు శేషగిరి, శ్రీను, జార్జి, నగేష్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు..





గోవిందాపురం ఎల్ గ్రామంలో కొనసాగుతున్న పోలీస్ పహారా

నవతెలంగాణ-బోనకల్

మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో సీపీఐ(ఎం)కి చెందిన కార్యకర్త ఎర్రబోయిన నాగేశ్వరరావును కాంగ్రెస్ గూండాలు హత్య చేసిన సంగతే విదితమే. నాగేశ్వరరావు హత్య తర్వాత ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆదివారం గ్రామంలో పోలీస్ పహారా కొనసాగిస్తున్నారు. సుమారు 25 మందికి పైగా పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నారు. వైరా ఏసిపి మహమ్మద్ అబ్దుల్ రెహమాన్ ఆదేశాల మేరకు బోనకల్ ఎస్సై బొల్లెద్దు సాయికుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం గ్రామంలో ప్రశాంత వాతావరణ నెలకొని ఉంది. శనివారం సాయంత్రం ఎర్రబోయిన నాగేశ్వరరావు అంత్యక్రియలు ప్రశాంతంగా జరగడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. అంత్యక్రియల సందర్భంగా అడుగడుగునా బందోబస్తు నిర్వహించారు. సీపీఐ(ఎం) కార్యకర్తలు ప్రశాంతంగా అంతిమ యాత్ర కొనసాగించడంపట్ల పోలీసులు సంతృప్తి వ్యక్తం చేశారు.

నవతెలంగాణ

గెలిపించండి.. మీ సంక్షేమం కోసం కాపు కాస్తాం...!

- మున్నూరు కాపు ఆత్మీయ సమావేశంలో తుమ్మల, పొంగులేటి

నవతెలంగాణ-ఖమ్మం

మున్నూరు కాపు సంక్షేమానికి కట్టుబడి ఉండే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలను గెలిపించుకొని తద్వారా సంక్షేమ భవన నిర్మాణానికి కృషి చేస్తామని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మెన్, పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో మున్నూరు కాపు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో మున్నూరు కాపుల పాత్ర ఆది నుండీ కీలకమని పేర్కొన్నారు. స్థానికంగా ఉండే ఒక ప్రజాప్రతినిధి మున్నూరు కాపు వర్గానికి చెందిన ఒక ముఖ్యనేతను పలుమార్లు ఇబ్బందులకు గురిచేసి పైశాచిక ఆనందం పొందారని, ప్రస్తుత తరుణంలో పెత్తందారీ వ్యవస్థకు ఆజ్యం పోస్తున్న సదరు ప్రజాప్రతినిధికి తగిన బుద్ధి చెప్పే అవకాశాన్ని కాపు సోదరులు వినియోగించుకోవాలని కోరారు. అత్యంత ప్రాబల్యం కలిగిన మున్నూరు కాపులు జరగబోయే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పది నియోజకవర్గాల అభ్యర్థుల



గెలుపుకు కృషి చేయాలని కోరారు. అధికారంలోకి వచ్చాక మేలును మర్చిపోమని, తప్పకుండా కాపుల రుణం తీర్చుకుంటామన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి, తుమ్మల సమక్షంలో మున్నూరు కాపు నాయకుడు రాపర్తి రంగారావు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, యడవల్లి కృష్ణ, శెట్టి రంగారావు, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు జావెద్, బాలసాని లక్ష్మీనారాయణ, మద్దినేని బేబి స్వర్ణ కుమారి, మున్నూరు కాపు సంఘం నాయకులు నరాల నరేష్, మోహన్ నాయుడు, కొత్త సీతారాములు, పసుపులేటి దేవేందర్, సముద్రాల శ్రీనివాసరావు, గంగిశెట్టి శ్రీను, తాళ్లూరి హనుమంతరావు, సంపటం నరసింహారావు, కల్లూరి సోమనాథం, పగడాల మంజుల, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమంలో ఆర్య వైశ్యుల పాత్ర ఎనలేనిది

- బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్



తెలంగాణ ఉద్యమంలో ఆర్యవైశ్యుల పాత్ర ఎనలేనిదని బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఖమ్మం నగరం త్రీ టౌన్ ప్రాంతంలోని వాసవి గార్డెన్స్‌లో ఖమ్మం నియోజకవర్గ స్థాయి ఆర్య వైశ్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశానికి దాదాపు 2వేల మంది ఆర్య వైశ్యులు పాల్గొని పువ్వాడ అజయ్ కుమార్‌కి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పువ్వాడ మాట్లాడుతూ.. నాకు, నా కుటుంబానికి గుర్రం కుటుంబీకులు చాలా దగ్గరగా ఉంటారు. ఇది నాకు అచ్చు వచ్చిన సమావేశం, 2014లో కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన సమయంలో ఇదే ప్రత్యర్థి నా మీద పోటీ చేశారు. 2014 ఎన్నికల్లో ఇదే సభలో ప్రారంభించిన మన ప్రయాణం ఒక దశాబ్ద కాలం పాటు కొనసాగిందని పేర్కొన్నారు. సొంత పార్టీలో ఎవరిని గెలవనివ్వని వ్యక్తి కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి. నేను పని వాడినే కానీ పగవాడిని కాదు. నవంబర్ 30వ తేదీన మీరంతా కారు గుర్తుకు ఓట్ వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గుర్రం ఉమా మహేశ్వర రావు, చెరుకూరి కృష్ణమూర్తి, చిన్ని కృష్ణారావు, పలువురు మాట్లాడారు. పువ్వాడ అజయ్‌తోటే మా ప్రయాణం చేస్తామని ఆర్యవైశ్యులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ కురాకుల నాగభూషణం, ఆర్‌జేసీ కృష్ణ, జీవీ మాల్ అదినేత గుర్రం ఉమా మహేశ్వరరావు, భద్రాద్రి బ్యాంక్ చైర్మెన్ చెరుకూరి కృష్ణ మూర్తి, వేములపల్లి వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్‌రావు, వర్తక సంఘం అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు, పులిపాటి ప్రసాద్, గుర్రం తిరుమల రావు, కొత్త వెంకటేశ్వర్లు దేవత అనిల్, కురువెళ్ళ ప్రవీణ్, గోళ్ళ రాధాకృష్ణ, నరేష్, త్రీ టౌన్ ఇన్‌చార్జి టీవి బాబు, తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి టిక్కెట్ ఎస్సీ మాదిగ మహిళకు కేటాయించాలి

మాజీ ఎమ్మెల్యే శాంతయ్య కుమార్తె అరుణ

నవతెలంగాణ-సత్తుపల్లి



సత్తుపల్లి కాంగ్రెస్ అసెంబ్లీ టిక్కెట్‌ను ఎస్సీ మాదిగ మహిళకు కేటాయించాలని పాలేరు మాజీ ఎమ్మెల్యే దివంగత కత్తుల శాంతయ్య కుమార్తె అరుణ కాంగ్రెస్ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం సత్తుపల్లి అయ్యగారిపేటలో ఏర్పాటు చేసుకున్న క్యాంపు కార్యాలయంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీనుంచి ఇప్పటి వరకు ఎస్సీ మాదిగ మహిళకు సీట్లు కేటాయించిన దాఖలాలు లేవన్నారు. మధిర కాంగ్రెస్ అసెంబ్లీ సీటును మాల సామాజిక వర్గానికి కేటాయించిన అధిష్టానం సత్తుపల్లి సీటును మాదిగలకు కేటాయించాలని, అదీను మహిళకు కేటాయించాలన్నారు. సత్తుపల్లి సీటును ఆశిస్తూ తాను కాంగ్రెస్ అధిష్టానానికి దరఖాస్తు కూడా చేసినట్టు తెలిపారు. తన తండ్రి కత్తుల శాంతయ్య మూడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసినా నిస్వార్థ జీవితం గడిపారనితెలిపారు. ఆయన బతికున్నంత కాలం కాంగ్రెస్ పార్టీకి నిస్వార్థ సేవ చేశారని, ఆయన వారసురాలిగా తనకు అవకాశం ఇవ్వాలని అరుణ ఏఐసీసీని కోరారు. ఇప్పటికే సత్తుపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో పర్యటిస్తున్న తనకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. సత్తుపల్లి కాంగ్రెస్ టిక్కెట్టు తనకే వస్తుందని ఆశాభావంతో ఉన్నానని, తప్పకుండా సత్తుపల్లి సీటు నాకే వస్తుందని అరుణ ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీ పథకాలు అమలు

నవతెలంగాణ-బోనకల్



కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలను వంద రోజులలో అమలవుతాయని కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు కందుల పాపారావు అన్నారు. మండల పరిధిలోనే ఆళ్ళపాడు గ్రామంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం 6 గ్యారంటీ పథకాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఆరు గ్యారెంటీ కార్డులను పంపిణీ చేశారు. మహాలక్ష్మి పథకం ప్రతి మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు భృతి, గ్యాస్ సిలిండర్ 500 రూపాయలు, ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అమలు చేస్తుందన్నారు. ప్రతి రైతుకు రైతు భరోసా క్రింద ప్రతి సంవత్సరం రైతులకు 15,000 రూపాయలు, కౌలు రైతులకు15000 రూపాయలు, భూమి లేని నిరుపేదలకు, కూలీలకు 12,000 రూపాయలు, వరి పంటకు ఆ రోజు ఉన్న రేటు కంటే 500 రూపాయలు అదనంగా కలిపి చెల్లించనున్నట్టు తెలిపారు. గృహ జ్యోతి పథకం ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, ఐదు లక్షల రూపాయలు ఇల్లు కట్టుకోవడానికి చెల్లిస్తారన్నారు. యువ వికాసం విద్యార్థులకు 5 లక్షల రూపాయల విద్యా భరోసా కార్డు తెలంగాణలో ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రారంభం అవుతాయన్నారు. పెన్షన్ 4000 రూపాయలు అందజేస్తారన్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ బీమా కింద 10 లక్షల రూపాయల అమలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జి వేల్పుల రమేష్, మరిదు వీరబాబు, మరిదు సైదేశ్వరరావు, కాలసాని ఐత్యం, వేల్పుల ప్రభాకర్, మొండితోక జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ వస్తేనే ముస్లింలకు న్యాయం'

నవతెలంగాణ-నేలకొండపల్లి



29 రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ముస్లింలకు సరైన న్యాయం జరుగుతుందని, తెలంగాణ ప్రజలందరి చూపు కాంగ్రెస్ పార్టీ వైపే ఉందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ ఖాజామియా అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మైనార్టీ సెల్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కల్వకుంట్ల చంద్రశేఖరరావు కుటుంబ పాలనతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ విసుగు చెందారన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి వేల కోట్ల రూపాయలు దోపిడీ చేశారని తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పొంగులేటి శీనన్నను ముస్లింలంతా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మైనారిటీ సెల్ నాయకులు ఎస్కే సుభాన్, ఎస్‌కే. మదార్, అహ్మద్, నజీమాబేగం, ఇమ్రాన్, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సతీమణి ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మం

బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ హ్యాట్రిక్ విజయాన్ని కాంక్షిస్తూ.. గెలుపే లక్ష్యంగా ఆదివారం నగరంలోని 55 డివిజన్‌లో డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్ అధ్వర్యంలో మంత్రి సతీమణి పువ్వాడ వసంత లక్ష్మి ఇంటింటి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయుకులు, సుడా డైరెక్టర్, నగర మహిళా కమిటీ ఇన్‌చార్జి కోల్లు పద్మ, నగర ప్రచార కార్యదర్శి షేక్ షకీనా పాల్గొన్నారు.

సీఎం సభ జయప్రదం చేయాలని ప్రచారం

నవతెలంగాణ-కల్లూరు

నవంబర్ ఒకటో తేదీన సీఎం కేసీఆర్ ప్రసంగించే బహిరంగ సభలో ప్రజలు అత్యధికంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం బత్తులపల్లి, పేరువంచ, కిష్టయ్య బంజర, తదితర గ్రామాల్లో గడపగడపకు వెళ్లి బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను కరపత్రాలు పంపిణీ చేస్తూ బహిరంగ సభను విజయవంతం చేయాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శిలం సత్యనారాయణరెడ్డి, ఎయిర్ ఫోన్స్ సర్పంచ్ అంకిరెడ్డి అనూషరెడ్డి వెంకట్‌రెడ్డి, కష్టపడిందెల నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు, నాయకులు కృష్ణా, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెంచిన అన్ని రకాల యూనివర్సిటీ ఫీజులను తగ్గించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్

నవతెలంగాణ-ఖమ్మం

కాకతీయ యూనివర్సిటీ పరిధి డిగ్రీ కళాశాలల్లో చదివే మొదటి సంవత్సరం విద్యార్థులకు రిజిస్ట్రేషన్ ఫీజు, రెండవ, మూడవ సంవత్సర విద్యార్థులకు విద్యార్థి గుర్తింపు ఫీజు, విద్యార్థి సంక్షేమ నిధి, ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ ఫీజులు ఇష్టారీతిన పెంచేశారని, గతం కన్నా 3 రెట్లు ఫీజులు పెంచారని, పెంచిన అన్ని రకాల యూనివర్సిటీ ఫీజులు తగ్గించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పెంచిన అన్ని రకాల ఫీజుల సర్క్యులర్‌ను వెంటనే వెనక్కు తీసుకోవాలని, గతంలో విద్యార్థి రిజిస్ట్రేషన్ ఫీజు, ప్రాసెసింగ్ ఫీజు, విద్యార్థి గుర్తింపు ఫీజు, విద్యార్థి సంక్షేమ నిధి, ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ ఫీజులు మొత్తం కలిపి సుమారు 900 రూపాయలు ఉండేవనీ, ఆయా ఫీజులను ఇప్పుడు 2500 రూపాయలకు పెంచారని తెలిపారు. రూ.1600 విద్యార్థులపై అదనపు భారం మోపారని పేర్కొన్నారు. పెంచిన యూనివర్సిటీ ఫీజులతో పాటు పరీక్ష ఫీజులు చెల్లించడం విద్యార్థులకు పెను భారమనీ, తక్షణమే ఆయా సర్క్యులర్‌ను వెనక్కు తీసుకోవాలని కోరారు. కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు విద్యార్థుల ఆర్థిక స్థోమత గురించి ఆలోచించకుండా ఫీజులు పెంచడం ఆలోచనా రాహిత్యమని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలతో పేద విద్యార్థులు చదువులకు దూరమవుతారని తెలిపారు. తక్షణమే పెంచిన యూనివర్సిటీ ఫీజులతో కూడిన సర్క్యులర్‌ను వెనక్కు తీసుకోవాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్త నిరసనలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

నేడు సీపీఐ(ఎం) మండల స్థాయి విస్తృత సమావేశం

నవతెలంగాణ-బోనకల్

సీపీఐ(ఎం) బోనకల్ మండల స్థాయి విస్తృత అత్యవసర సమావేశం ఈనెల 30వ తేదీన మండల కేంద్రంలోని వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో నిర్వహించనున్నట్లు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశానికి సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల బాధ్యులు, ముఖ్యులు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు.

తెల్దారుపల్లి మహిళకు డాక్టరేట్

నవతెలంగాణ-ఖమ్మం రూరల్



మండలంలోని తెల్దారుపల్లి గ్రామానికి చెందిన నాగండ్ల అనిత భౌతిక శాస్త్రంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ప్రొఫెసర్ కే.మధుకర్ పర్యవేక్షణలో "సింధసిస్ అండ్ క్యారక్టరైజేషన్ ఆఫ్ ఎకో ఫ్రెండ్లీ పాలిమర్ బ్లైండ్ బేస్డ్ నాన్ కాంపోసిట్స్ ఎంబడెడ్ విత్ బై మెటాలిక్ నానోఫిల్లర్స్" అనే అంశంపై పరిశోధన పూర్తి చేశారు. ప్రస్తుతం అనిత కొత్తగూడెంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతికశాస్త్ర అధ్యాపకురాలుగా పనిచేస్తున్నారు. డాక్టరేట్ పొందిన అనితను పలువురు ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, బంధువులు, మిత్రులు అభినందించారు.



కాంగ్రెస్‌తోనే బడుగు బలహీన వర్గాలకు మేలు

జిల్లా ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సోమిరెడ్డి

నవతెలంగాణ-వేంసూరు


కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే బడుగు బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని జిల్లా ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఉమ్మడి కొండగట్ల పంచాయతీ పరిధిలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ సభ్యులు, పీసీసీ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండలంలో అన్ని గ్రామాల్లో బూతులు, ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాసర చంద్రశేఖర్‌రెడ్డి, విద్యగాని మధు, సర్పంచ్ ప్రేమలబుత్యాలు, వెలగపూడి వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) వ్యూహంపై అభ్యర్థుల్లో ఆందోళన

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

తెలంగాణ రాష్ట్రంలో అంతకంతకు పెరిగిపోతున్న మతోన్మాద బీజేపీ పార్టీని నివారించేందుకు ఎన్నికల ఎత్తుగడలో భాగంగా మునుగోడు ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చి తద్వారా బీజేపీ దూకుడుకి కళ్లెం వేయటంలో ఉభయ కమ్యూనిస్టు పార్టీలు విజయవంతం అయ్యాయని చెప్పాలి. ఆ మైత్రి తెలంగాణ రాష్ట్రంలో కొనసాగించాలన్న ఆలోచనలో కమ్యూనిస్టు పార్టీలు ఉన్నప్పటికీ మారిన రాజకీయ సమీకరణ నేపథ్యంలో బీజేపీతో జతకట్టాలని ఆలోచనలు ఉన్న కేసీఆర్ కమ్యూనిస్టు పార్టీలను దూరం పెట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రానున్న సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీతో ముందుకెళ్లాలని ఉభయ కమ్యూనిస్టు పార్టీలు నిర్ణయానికి వచ్చిన విషయం కూడా తెలియంది కాదు. సార్వత్రిక ఎన్నికలలో సిట్టింగ్ స్థానమైన భద్రాచలాని మొదటి దఫాలోనే ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో కాంగ్రెస్ పార్టీ వీరయ్య పేరుని ఖరారు చేసిన నేపథ్యంలో భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలవాలంటే ఖచ్చితంగా కమ్యూనిస్టుల ఓట్లే కీలకం కానున్నాయి. ప్రధానంగా బూత్ స్థాయిలో బలమైన ప్రజా పునాది కలిగిన సీపీఐ(ఎం) తీసుకునే నిర్ణయం పైనే ప్రధానంగా భద్రాచలంలో గెలుపోటములు నిర్ణయించ బడతాయి అని స్పష్టమవుతుంది. ఎన్నికల సీట్ల సర్దుబాటు జాతీయస్థాయిలో చర్చలు జరుగుతున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టు పార్టీలకు ఇచ్చే సీట్ల విషయంలో నాన్చుడు ధోరణి కొనసాగించడంతో ఆ పార్టీల మధ్య ఐక్యత దెబ్బతినే పరిస్థితి కనిపిస్తుంది. ఇప్పటికే గత ఆరు నెలల నుండి బూత్ స్థాయిలో ఎన్నికల రణ రంగానికి కార్యకర్తలను సీపీఐ(ఎం) పార్టీ సిద్ధం చేసి చాప కింద నీరు లాగా ఎన్నికల పని కొనసాగిస్తుంది. పొత్తుల విషయంలో చర్చలు విఫలం అయితే ఒంటరిగా పోటీ చేసేందుకు అన్ని రకాలుగా పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని తెలుస్తుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉభయ కమ్యూనిస్టు పార్టీలకి అత్యధిక ఓటు బ్యాంకు ఉన్న సంగతి తెలియంది కాదు. గతంలో కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టులతో పొత్తులు ఉన్నప్పుడు ఉభయ ఖమ్మం జిల్లాలో అత్యధిక సీటు సాధించిన విషయం కూడా తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కచ్చితంగా సీటు కావాల్సిందేనని ఇటు సీపీఐ(ఎం), సీపీఐ పట్టుబడుతున్న నేపథ్యంలో ఎన్నికల పొత్తులపై ఉత్కంట నెలకొంది. భద్రాచలం నియోజవర్గంలో దూకుడు మీదున్న బీఆర్ఎస్ పార్టీని నివారించాలంటే కచ్చితంగా కాంగ్రెస్‌కి కమ్యూనిస్టుల ఐక్యత అవసరం అని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మతోన్మాద బీజేపీ దానికి తొత్తుగా వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ పార్టీని ఓడించేందుకు బలమైన స్థానాలను సైతం త్యాగం చేసేందుకు కమ్యూనిస్టు పార్టీలు సిద్ధంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణితో ఆ పార్టీ తీవ్రంగా నష్టపోతుందని రాజకీయ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

కాంగ్రెస్ పార్టీతో చర్చలు విఫలం అయితే వామ పక్ష ప్రజాతంత్ర పార్టీలను కలుపుకొని పోటీకి సిద్ధం



ఎన్నికలకు రోజులు దగ్గర పడుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ పొత్తు ధర్మాన్ని పాటించి వెంటనే వామపక్ష పార్టీలు అడిగే సీట్లను కేటాయించకపోతే భద్రాచలం నియోజకవర్గంలో వామపక్ష ప్రజాతంత్ర శక్తులను కలుపుకొని పోటీచేసి తీరుతాం. మతోన్మాద బీజేపీ పార్టీని దానికి మద్దతు ఇచ్చే బీఆర్ఎస్ పార్టీని భద్రాచలం గడ్డపై విస్తరించకుండా ఉండేందుకు సీపీఐ(ఎం) రాజకీయ ఎత్తుగడలు తీసుకుంటుంది. భద్రాచలం నియోజకవర్గానికి బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని ప్రజలకు వివరించి బీఆర్ఎస్‌ను ఓడించడానికి పార్టీ వ్యూహరచనలు చేస్తుంది. అందుకు కలిసొచ్చే శక్తులను కలుపుకొని నియోజకవర్గంలో పోటీ చేస్తాం. నియోజకవర్గ ప్రజలు ఎర్రజెండాని ఎప్పటికీ ఆదరిస్తారు. గతంలో పార్టీ నుంచి గెలుపొందిన అమరవీరులు సున్నం రాజయ్య, కుంజా బొజ్జి వంటి నిస్వార్థ ప్రజాప్రతినిధులు స్ఫూర్తితో భద్రాచలాన్ని అభివృద్ధి చేసేందుకు సీపీఐ(ఎం) ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది.

నియోజవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు

నామినేషన్ ప్రక్రియకు ఏర్పాటు చేయాలి

- ఎన్నికల సంఘం మార్గదర్శకాలతో సిద్ధంగా ఉండాలి
- కలెక్టర్ ప్రియాంక అలా

నవతెలంగాణ-పాల్వంచ



రాజకీయ పార్టీల అభ్యర్థులు నామినేషన్ ప్రక్రియకు ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. ఆదివారం మినీ సమావేశపహాల్లో రవాణా కార్యచరణ నివేదిక నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లు రిటర్నింగ్ అధికారుల సహాయ రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలోని 1095 పోలింగ్ కేంద్రాలకు మెటీరియల్ సరఫరాకు 138 రూట్‌లకు గాను విభజించినట్లు చెప్పారు. పోలింగ్ నిర్వహణకు 4380 మంది పోలింగ్ సిబ్బంది, 2190 మంది పోలీసులు మొత్తం 6570 మంది జాబ్స్ సిద్ధం చేసినట్లు చెప్పారు. ఏ వర్గాల వారిగా అవసరమైన వాహనాల కోసం మినీ పెద్ద వాహనాలతో పాటు ఆర్టీసీ బస్సులు వివరాలను అందజేయాలని అధికారులకు సూచించారు. మొత్తం 217 వాహనాలు అవసరమవుతున్నట్లు ప్రాముఖ్యంగా నివేదికల సిద్ధం చేశామని, రిటర్నింగ్ అధికారులు పరిశీలన చేసి అవసరాన్ని బట్టి నివేదిక అందజేయాలని చెప్పారు. మారుమూల ప్రాంతాలు పట్టణాలకు మెటీరియల్‌తో వెళ్లాల్సి ఉన్నందున అన్ని పోలీస్ కేంద్రాలను పరిశీలన చేసి వాహనాలు కోసం నివేదికల సిద్ధం చేయాలని, జిల్లాలో ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు అందుబాటులో ఉన్న వాహనాలు జాబితాను అందజేయాలని, రవాణాశాఖ అధికారులు సూచించారు. వాహనాలు కండిషన్ కలిగి ఉండాలని చెప్పారు. కొన్ని రూట్లల్లోకి పెద్ద వాహనాలు నడవడానికి అవకాశం ఉండదని అలాంటి రూట్లకు మినీ వాహనాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నవంబర్ మూడో తేదీ నుంచి నామినేషన్ ప్రారంభమవుతున్నందున రిటర్నింగ్ అధికారులు వారి వారి కార్యాలయంలో హెల్ప్ డెస్కు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. నామినేషన్ కావాల్సిన ధ్రువీకరణలపై అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ సమావేశంలో అశ్వరావుపేట, కొత్తగూడెం, భద్రాచలం రిటర్నింగ్ అధికారులు రాంబాబు, శిరీష, మంగీలా, డీఆర్‌ఓ రవీంద్రనాథ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ద్వారా ప్రసాద నియోజకవర్గ కేంద్రాలలో సహాయ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధతగల ఆదివాసీ నేత కొడెం : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-ఇల్లందు



సీపీఐ(ఎం) ఉమ్మడి ఖమ్మం జిల్లా నేత కొడెం అనంత రాములు ఎనిమిదవ వర్ధంతిని సందర్భంగా స్థానిక ఏలూరు భవన్‌లో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కూకట్ల శంకర్ మాట్లాడుతూ ఆదివాసీ నేత కొడేం అనంత రాములు పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్టీ అవసరాలు ఎక్కడ ఉంటే అక్కడకు వెళ్లి పనిచేశారని, పేద ప్రజల కోసం గిరిజన సహకార సంస్థ ఉద్యోగాన్ని సైతం వదిలేశారని అన్నారు. ఇల్లందు, కామేపల్లి, ఖమ్మం, భద్రాచలం ప్రాంతాలలో నిబద్ధత తోపనిచేసిన మహనీయుడు అనంత రాములు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మన్యం మోహన్ రావు, జలాల్ మహ్మద్, సత్యనారాయణ కోరి, ఖలీల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంటపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-టేకులపల్లి

మండలంలోని బేతంపూడి గ్రామంలో కోర్ సీడ్స్ కంపెనీ నిఖిల్ బీటీ-2 సీడ్స్ పత్తి పంటపై రైతులకు ఆదివారం అవగాహనా సదస్సు నిర్వహించారు. బేతంపూడి గ్రామానికి చెందిన రైతు బండారి నర్సింహారావు వ్యవసాయ పొలంలో కోర్ సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సదస్సుకు బేతంపూడి, కోటళ్ల, అభిరెడ్డిగూడెం, నర్సాయిగూడెం, వెంకటయ్యతాండకు చెందిన రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పత్తిపంట సాగు, సస్యరక్షణ చర్యలు, అధిక దిగుబడులు సాధించడానికి కోర్ సీడ్స్ కంపెనీ ఎరియా సెల్స్ మెనేజర్ మోతిలాల్, సెల్స్ అఫిసర్ వీరూ కలిసి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు బండారి లింగయ్య, ఈర్ల తిరుపతయ్య, అప్పారావు, సింగబోయిన రామకృష్ణ, రమేష్, సోమన్న, ప్రసాద్, యాదాద్రి, లక్ష్మీనారాయణ, శ్రీను, నవీన్, వినోద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికులు కర్షకుల కోసం బీఆర్ఎస్

- ఎన్నికల ప్రచారంలో వనమా

నవతెలంగాణ-కొత్తగూడెం



మీకు నేనున్నా...ఎవరూ అధైర్య పడొద్దు...ఇండ్ల స్థలాలు రాని వారిని ఆదుకుంటా, ప్రతి కుటుంబానికి న్యాయం చేస్తా, సింగరేణి కార్మికులు, కార్మిక కుటుంబాలతో అభినవ బావ సంబంధాలు ఉన్నాయి. ఏ వ్యక్తికి అన్యాయం జరగకుండా చూసే బాధ్యత నాది అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సింగరేణి కార్మిక ప్రాంతాలైన చుంచుపల్లి మండలం రుద్రంపూర్, గౌతమ్ పూర్, ధన్బాద్ తదితర కార్మిక ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సింగరేణి కార్మికులు కర్షకుల కోసం బీఆర్ఎస్ పార్టీ ఎనలేని కృషి చేసిందన్నారు. సింగరేణి పరిరక్షణ కోసం బీఆర్ఎస్ ఎన్నో వసతులను సమకూర్చిందన్నారు. సింగరేణి కార్మికులు కర్షకుల కోసం ఉద్యమాలు చేసి న్యాయం చేశానన్నారు. సింగరేణి కార్మికులు కార్మిక కుటుంబాలతో తనకు వినలేని సంబంధం ఉందని, ఇక్కడున్న ప్రతి కుటుంబం తనకు తెలుసని తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ఈ ప్రాంతాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశానన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



13 మంది పేకాట రాయుళ్ల అరెస్టు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం పేకాట శిబిరంపై దాడి చేసి 13 మందిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన భద్రాచలం పట్టణ శివారు ప్రాంతంలో ఆదివారం చోటుచేసుకుంది. భద్రాచలం టౌన్ సీఐ నాగరాజు రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని శివారు ప్రాంతంలో పేకాట శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కొత్తగూడెం సీసీఎస్ పోలీసులకు సమాచారం అందింది. సంయుక్త దాడిలో ఈ మేరకు 13 మందిని అరెస్టు చేసి వారి నుంచి రూ.1 లక్ష 28 వేల 620లు నగదు, 13 మొబైల్స్, 11 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

పోలీస్ ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి



ఎన్నికలు నిబంధనల ప్రకారం జరిగే విధంగా పోలీసులకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. మండల కేంద్రంలో సబ్ ఇన్స్పెక్టర్ షాహినతో కలసి పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ఓటు హక్కు వున్న ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రతి పోలింగ్ స్టేషన్ నందు పోలీస్ పహారా వుంటుందని, పోలింగ్ స్టేషన్‌లో సౌకర్యాలు అన్ని ఏర్పాట్లు వుంటాయని, ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ నిఘా వుంటుందని అన్నారు. ప్రజా ప్రతినిధులు రాజకీయ ఘర్షణలు ప్రోత్సహించకుండా చూడాలని, చిన్నపాటి అల్లర్లు జరిగిన వారిపై బైండవర్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పార మిలటరీ బలగాలు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులందరికీ సీఎంపీఎఫ్‌ను వర్తింపజేయాలి

- సింగరేణి-సీఎంపీఎఫ్ ద్వైపాక్షిక సమావేశంలో అధికారులు

నవతెలంగాణ-కొత్తగూడెం

సింగరేణి కార్మికులతో పాటు, కాంట్రాక్టు కార్మికులందరికి తప్పనిసరిగా సిఎంపిఎఫ్‌ను వర్తింప చేయాలని సింగరేణి-సిఎంపిఎఫ్ అధికారుల ద్వైపాక్షిక సమావేశంలో అధికారులు అన్నారు. కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సింగరేణి ఉద్యోగుల, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై సిఎంపిఎఫ్ అధికారులతో సింగరేణి యాజమాన్యం ద్వైపాక్షిక సమావేశం, పెన్షన్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ డైరెక్టర్ పర్సనల్, ఫైనాన్స్ ఎన్ బలరామ్ హాజరై మాట్లాడారు. ఈ ద్వైపాక్షిక సమావేశంలో సింగరేణి ఉద్యోగుల, కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి సిఎంపిఎఫ్, పెన్షన్, వితంతు పెన్షన్ క్లెయిమ్‌ల పరిష్కారం, రివైజ్డ్ నామినేషన్ ఫారమ్‌ను సమర్పించేటప్పుడు కుటుంబ



సభ్యుల, డిపెండెంట్ల పాన్ కార్డ్ అండ్ ఆధార్ కార్డ్ కాపీలను కూడా జత చేయాలని, సహజ్ క్లైమ్‌తో పాటు ఫార్మర్ లేదా సర్వైవర్ ఆపరేషన్ మోడ్‌తో బ్యాంక్ ఖాతాను సమర్పించాలన్నారు. సిఎంపిఎఫ్ సంస్థ ద్వారా జారీచేయబడిన పిఎఫ్, పెన్షన్ క్లెయిమ్ సెటిల్మెంట్ కోసం ఎస్ఓపి అమలు చేయాలని, కాంట్రాక్టు కార్మికులందరికి తప్పనిసరిగా సిఎంపిఎఫ్‌ను వర్తింప చేయాలన్నారు. కాంట్రాక్టు కార్మికులకు సంబంధించి 1 అక్టోబర్ 2017 నుండి పెరిగిన పిఎఫ్, పెన్షన్ బకాయిల డిపాజిట్ చేయాలని, పిఎఫ్, పెన్షన్ గ్రీవెన్స్ కోసం ప్రత్యేక డిజిటల్ కమ్యూనికేషన్ ఏర్పాటు చేయాలనే విషయాలపై తీసుకున్న చర్యల గురించి ఇరు వర్గాల అధికారులు చర్చించడం జరిగిందన్నారు.

ఈ సమావేశంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కే.బసవయ్య, సిఎంపిఎఫ్ఓ అసిస్టెంట్ కమిషనర్ ఎం.కనకమ్మ, జిఎం ఫైనాన్స్ ఎం.సుబ్బారావు, జిఎం (సివిల్) టి.సూర్య నారాయణ, ఏజిఎం (పర్సనల్) కె.శ్రీనివాస రావు, డిజిఎం (పర్సనల్) వై.వి.ఎల్.వరప్రసాద్, డిజిఎం (పర్సనల్) ఎస్‌పిపి అండ్ హెచ్‌ఆర్ ఎస్.వెంకటేశ్వర్ రావు, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, మేనేజర్ (ఐటి అండ్ ఈఆర్‌పి) వేణుగోపాల్ రావు, ఫైనాన్స్ మేనేజర్ రాజేశ్వరరావు, డివై.పిఎంలు ఎల్.తిరుపతి, కె.ప్రవీణ్ కుమార్, సీనియర్ పిఓ పివి.సత్యనారాయణ, సిఎంపిఎఫ్ నుండి పిఎంకె. ప్రసాద్, వెంకటేశ్వర్లు, మధుబాబు, వి.సులోచన, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



సోషల్ మీడియా సత్తా చాటాలి : రేగా

నవతెలంగాణ-మణుగూరు

సోషల్ మీడియా సత్తా చాటాలని, విజయం మనదేనని పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు పిలుపునిచ్చారు. ఆదివారం మణుగూరు పట్టణ మండల 66 బూత్ స్థాయిలలో సోషల్ మీడియా సమావేశం వెంపటి సందీప్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు కర్ణమురళి పాల్గొన్నారు. అనంతరం మణుగూరు టౌన్ సోషల్ మీడియా సమన్వయకర్తలుగా తాళ్లపల్లి నాగరాజు, పుష్పలత, రూరల్ సమన్వయకర్తలుగా డేగల సంపత్ కుమార్, చిలకాని రామకృష్ణ నియమితులైనారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ మూడో సారి ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్ రావడం ఖాయమని, పినపాకలో బంపర్ మెజార్టీతో గెలవబోతున్నామని పేర్కొన్నారు.

సోషల్ మీడియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కర్నే మురళి మాట్లాడుతూ.. ఈ ముప్పై రోజులు పినపాకలో రేగన్న గెలుపే లక్ష్యంగా శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం పినపాక నియోజకవర్గ అధ్యక్షులు మట్టపల్లి సాగర్ యాదవ్, మండల టౌన్ ప్రెసిడెంట్ కాట్రగడ్డ మారోజు రమేష్, రూరల్ అధ్యక్షులు సురేందర్ పటేల్, రేగా సోషల్ మీడియా వారియర్స్ గుంటక ఏషవ్, పాయం నామా నర్సింహా, గుంటక ప్రవీణ్, పిల్లి అఖిల్ కుమార్, సిరికొండ సంగీత్, బాజీ, అనూష, మెగరం యువరాజు, శివశంకర్ తదితరలు పాల్గొన్నారు.

గిరిజనేతరుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనేతరుల సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించే దిశగా ప్రయత్నం చేయాలని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యదర్శి, భద్రాచలం శాసనసభ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంత గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తూనే గిరిజనేతర ప్రజల సంక్షేమం కోసం చట్టాలలో కొంత వెసులుబాటు కల్పించాలని ఆయన అన్నారు. వందల సంవత్సరాలుగా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులతో పాటు గిరిజనేతరులు కూడా కలిసిమెలిసి సోదర భావంతో జీవిస్తున్నారని ఆయన అన్నారు. ఏజెన్సీ చట్టాలను చూపిస్తూ గిరిజనేతరులకు ఈ ప్రాంతంలో ఎటువంటి హక్కులు లేవనడం సమంజసం కాదని ఆయన తెలిపారు. ఏజెన్సీ, మైదాన ప్రాంతం అనే తేడా లేకుండా రాజ్యాంగం అందరికీ ఓటు హక్కు కల్పించినప్పుడు, గిరిజనేతరుల ఓట్లతో గెలిచిన గిరిజన ప్రజా ప్రతినిధులు గిరిజనేతరులను కూడా పాలించగలిగే వ్యవస్థ నిర్మాణం జరిగి ఉన్నప్పుడు వారికి కూడా కొన్ని హక్కులు కలిగి ఉండడం సమంజసమేనని ఆయన అన్నారు.



ఆర్టికల్ 15, 19 ప్రకారం భారత దేశంలో ఎక్కడైనా స్థిరనివాసం ఏర్పాటు చేసుకుని జీవించే హక్కు ఉందని, కులం, మతం, వర్గం, వర్ణం అనే లింగ వివక్ష లేకుండా అందరికీ హక్కులు ఉంటాయని రాజ్యాంగం పేర్కొందని అన్నారు. గిరిజన చట్టాలను బూచిగా చూపి కొంతమంది అధికారులు గిరిజనేతరులకు ఇంటి పన్నులు ఇవ్వాలన్న డబ్బులు తీసుకొని ఇంటి పనులు ఇవ్వడం చట్టాలను వ్యతిరేకించడం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఏజెన్సీ ప్రాంతంలో కూడా గిరిజనేతరులకు అనేక ప్రభుత్వ పథకాలు వర్తించినప్పుడు వారికి కూడా కొన్ని హక్కులు కల్పించడం సమంజసమేనని ఆయన తెలిపారు. ప్రభుత్వాలు గిరిజనేతరుల ఓట్లతోనే కాకుండా గిరిజనేతర ప్రజల సమస్యలను కూడా గుర్తించి గిరిజన చట్టాలను నిర్వీర్యం చేయకుండానే వారికి కూడా చట్టబద్ధమైన కొన్ని హక్కులను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

అమరులైన కుటుంబాలకు పెన్షన్ ఇవ్వాలి

- తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక

నవతెలంగాణ-మణుగూరు

తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన కుటుంబాలకు పెన్షన్ ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదికను ఏర్పాటు చేసుకొని తెలంగాణ ఉద్యమకారులు ఉద్యమ నాటి సంఘటనలు గుర్తుచేసుకొని ఉద్యమంలో పాల్గొన్న వారిని ఉద్యమ పార్టీగా చెప్పుకొని అధికారంలో వచ్చిన పార్టీ ఉద్యమకారులను విస్మరించిందన్నారు. ఇప్పుడు ఇతర పార్టీలు తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు పెన్షన్ ఇస్తామని అదేవిధంగా ఉద్యమకారులకు 2.5 సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని తొలి మ్యానిఫెస్టోలో చెప్పిన అధికార పార్టీ మాత్రం ఉద్యమకారుల ఊసే లేకుండా తమ మ్యానిఫెస్టోలో ఉద్యమకారులకు స్థానం లేకుండా చేసిందన్నారు. నీళ్లు నిధులు నియామకాల కోసం ఉద్యమంలో పాల్గొని అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డామని, కానీ ఈరోజు అధికారం వచ్చిన పార్టీ ఈ విషయాలను మర్చిపోయిందాన్నారు. ఈ సమావేశంలో మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు, ఉద్యమకారులు పాల్గొని అన్ని అంశాలపై చర్చించి ఉద్యమకారుల పేమెంట్‌లను అన్ని పార్టీలకు అందజేయడం జరుగుతుందన్నారు.



ఈ కింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించడమైన్నారు. ఉద్యమకారులకు ఇంటి స్థలాలతో పాటు ఇంటి నిర్మాణం చేపట్టాలి, పెన్షన్ ఇవ్వాలి, గుర్తింపు కార్డులు ఇవ్వాలి, సంక్షేమ చార్ట్ ఏర్పాటు చేయాలి, అమరులైన కుటుంబాలకు ఇంటికి ఒక ఉద్యోగంతో పాటు ఆర్థిక సహాయం అందించాలి అన్నారు. అదేవిధంగా త్వరగా మరొక సమావేశం ఏర్పాటు చేసుకొని ఆ రోజు నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ సమావేశం తెలంగాణ ఉద్యమకారుడు అంకినపల్లి సైదులు, వలసాల వెంకట రామారావు నిర్వహించారు.



ఉచిత వైద్య, డయాబెటిక్ శిబిరం

నవతెలంగాణ-ములకలపల్లి

మండలంలోని గిరిజన గ్రామం రాసన్నగూడెంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని క్లబ్ అధ్యక్షుడు కేదారేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, వైద్య సదుపాయాలు అందుబాటులో లేని గిరిజన గ్రామాల్లో మా క్లబ్ ఉచిత వైద్యశిబిరాలు, డయాబెటిక్ శిబిరాలు నిర్వహిస్తుందని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో వైద్యులు సత్యనారాయణరాజు 78 మందికి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం డయాబెటిక్, బీపీ పరీక్షలు చేశారు. ఈ శిబిరంలో క్లబ్ సభ్యులు చిట్లూరి రంజిత్, కుంజ జగన్, పంచాయతీ సర్పంచ్ గణపతి, శరత్, గ్రామస్థులు పాల్గొన్నారు.



తెల్లం గెలుపు అవసరం : ఎమ్మెల్సీ

నవతెలంగాణ-దుమ్ముగూడెం

భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తెల్లం వెంకట్రావు గెలుపు ఎంతో అవసరమని ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. తెల్లం గెలుపులో తాము సైతం అంటూ పర్ణశాల గ్రామ పంచాయితీ పరిధిలోని యువకులు ముందుకు వచ్చారు. ఆదివారం సీతానగరం గ్రామంలో యువకులు స్వచ్ఛందంగా సమావేశం ఏర్పాటు చేసి సుమారు 150 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మధు మాట్లాడుతూ స్థానికుడు మండల వాసి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించే ప్రజా వైద్యుడు వెంకట్రావు గెలుపులో స్థానికుల భాగస్వామ్యం ఎంతో అవసరం అని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ రేసు లక్ష్మి, జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, మండల ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, ఉపాధ్యక్షులు తునికి కామేశ్వరరావు, ఎంపీటీసీ సొడి తిరుపతిరావు, సర్పంచ్‌లు మట్ట వెంకటేశ్వరావు, మడకం నాగేంద్ర బాబు, వర్శా చిన్నారావు, కొమరం బాలకృష్ణ, యూత్ అధ్యక్ష కార్యదర్శులు అల్లాడి వెంకటేష్, జిలకర గంగరాజు, రైతు అధ్యక్షులు జోగ వెంకటరమణ, సీనియర్ నాయకులు కొతూరు సీతారామారావు, కణితి లక్ష్మణుడు, సొయం నర్సింహారావు, తోట రమేష్, జుంజురి జయసింహ, ఆదినారాయణ, ఉబ్బ వేణు, మద్ది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జెకె 5 ఉపరితల గనిలో పర్యటించిన డైరెక్టర్

నవతెలంగాణ-ఇల్లందు



సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) జి.వెంకటేశ్వర రెడ్డి ఆదివారం ఏరియాలోని జెకె5 ఉపరితలగనిలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు ఉపరితల గని పని స్థలాలను సందర్శించి, అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను ఏరియా జీఎం జాన్ ఆనంద్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో అవరోధాలు ఎదురవ్వకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏరియాకు కేటాయించిన వార్షిక లక్ష్యాన్ని అధికారులు, ఉద్యోగులు సమిష్టి కృషితో సాధించాలన్నారు. మ్యాన్ పవర్, యాంత్రిక శక్తిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, ప్రతిరోజు ఉత్పత్తి అయిన బొగ్గు రవాణా అయ్యేలా చర్యలు తీసుకోవాలని, బొగ్గు ఉత్పత్తి రవాణాలో నిరంతరం అధికారుల పర్యవేక్షణ ఉండాలని, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని సాధించేందుకు పునరంకితం అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం జాన్ ఆనంద్, ప్రాజెక్ట్ ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు, సేఫ్టీ ఆఫీసర్ శివ ప్రసాద్, ప్రాజెక్ట్ ఇంజనీర్ చిన్నయ్య, సర్వే అధికారి నాగేశ్వరరావు, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి ఇతర అధికారులు వెంకటేశ్వర్లు, నరేష్ మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

కార్మికుడి మృతికి సీఐటీయూ సంతాపం

- బీఆర్ఎస్ నేతల పరామర్శ, ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఇల్లందు

స్థానిక 13వ నంబర్ బస్తి నివాసి, సీనియర్ బిల్డింగ్ వర్కర్ గుర్రం బిక్షం (50) గత సంవత్సరంగా అనారోగ్యం ఉంటున్నారు. చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందారు. సీఐటీయూ సీనియర్ నేత కూకట్ల శంకర్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన భార్య భారతి మెయిన్ రోడ్ స్కూల్‌లో మధ్యాహ్న భోజన కార్మికురాలగా పనిచేస్తోంది. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడు బిక్షం బిల్డింగ్ వర్కర్స్ సీఐటీయూ యూనియన్‌లో పనిచేశారు.

ఆయన భార్య భారతి సీఐటీయూ మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్‌లో సభ్యురాలుగా ఉన్నది. ఈ సందర్భ ంగా కటకం రాజయ్య, సత్యనారాయణ కోరి, ఎల్కపల్లి శ్రీను, బిల్డింగ్ వర్కర్స్ పాల్గొన్నారు. బిక్షం మృతికి తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుల్తాన, మండల కార్యదర్శి కుమారి, యాదమ్మ సంతాపాన్ని, కుటుంభానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బీఆర్ఎస్ నేతల పరామర్శ, ఆర్థిక సహాయం

బిక్షం మృతి పట్ల బీఆర్ఎస్ నేతలు సంతాపం ప్రకటించారు. ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. గుర్రం బిక్షపతి అంత్యక్రియల నిమిత్తం శ్రీహరి నివాసం గ్రూప్ డెవలపర్స్ చైర్మన్, టబీఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు పెండ్యాల హరికృష్ణ ముదిరాజ్ వారి కుటుంబానికి రూ.5000 అందజేశారు. వీరితోపాటు స్థానిక 16 వార్డు కౌన్సిలర్ గిన్నారపు రజిత రవి దంపతులు రూ.2000 పార్టీ నాయకులు రూ.1000 అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ ఇంచార్జ్ అండ్ టీఎమ్ఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు దళిత రత్న మేకల శ్యామ్ మాదిగ, నాయకులు పాల్గొన్నారు

విభేధాలు మరిచి పార్టీ విజయానికి కృషి చేయండి : నామా

- నాడు పోడు సాగు దారులు

నేడు రైతు బంధువులు : మెచ్చా

నవతెలంగాణ-అశ్వారావుపేట

నాయకులకు, కార్యకర్తలకు మధ్య విభేదాలు ఉన్నా ఎన్నికల సమయంలో సమన్వయంతో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, అశ్వారావుపేట నియోజక వర్గం ఎన్నికల పర్యవేక్షకులు నామ నాగేశ్వరరావు పార్టీ శ్రేణులకు హితవు పలికారు. మండల పరిధిలోని వినాయకపురంలో ఆదివారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మండల స్థాయి నాయకుల సమావేశానికి నామ హాజరయ్యారు. ఎంపీపీ శ్రీరామ మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నామ మాట్లాడారు.



పార్లమెంట్ ఎన్నికల్లో అశ్వారావుపేట నియోజక వర్గంలోనే తనకు అత్యధిక మెజార్టీ ఓట్లు వస్తాయని, మండలాలు వారీ సైతం అశ్వారావుపేట మండలంలోనే పెద్ద మొత్తంలో ఓట్లు వేసి నన్ను గెలిపించారని, అదే మాదిరి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మెచ్చా నాగేశ్వరరావును ఆదరించి, కారు గుర్తు పై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఇంటింటికీ ప్రచారం చేయాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ నాడు పోడు సాగు దారులు నేడు రైతు బంధు లబ్ధిదారులు అయ్యారంటే అది ముఖ్యమంత్రి కేసీఆర్ చలువేనని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో ఏదో ఒక పథకంతో ప్రతీ ఇంట్లో ఒక్కరికి అయినా లబ్ధి చేకూరుతుందని పథకాలను ఏకరువు పెట్టారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వరలక్ష్మి, రైతు బంధు జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, బోయినపల్లి క్రిష్టారావు, దామెర కుమార మహిపాల్ (కన్నం నాయన), కొటగిరి సీతారామ స్వామి, సంక ప్రసాద్ రావు, బిర్రం వెంకటేశ్వరరావు, రాజమోహన్ రెడ్డి, సీమకుర్తి వెంకటేశ్వరరావు, నార్లపాటి రాములు, సర్పంచ్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రజలకు వరం...బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

నవతెలంగాణ-బూర్గంపాడు

ప్రజలకు వరంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అని, పేదలకు అండగా గులాబీ జెండా నిలిచిందని, అభివృద్ధి చూసి ఆశీర్వదించండని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. బూర్గంపాడు మండలంలో రేగా సమక్షంలో పినపాక పట్టి నగర్, మోరంపల్లి బంజర గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సహా ఇతర పార్టీల నుంచి అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులై సుమారు 80 కుటుంబాలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, సొసైటీ అధ్యక్షుడు బిక్కసాని శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు గోనెల నాని, పార్టీ జిల్లా నాయకులు కామిరెడ్డి రామకొండారెడ్డి, తోటమళ్ళ భిక్షం, పార్టీ మండల నాయకులు దాసరి కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర వర్కింగ్ కమిటీ సమావేశానికి టీబీజీకేఎస్ నాయకులు

నవతెలంగాణ-మణుగూరు



గోదావరిఖని ఏరియాలో జరిగిన టీబీజీకేఎస్ కేంద్ర వర్కింగ్ కమిటీ సమావేశాలకు మణుగూరు టీబీజీకేఎస్ నాయకులు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సీఎం కేసీఆర్ సూచించిన పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావుని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మణుగూరు టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వూకంటి ప్రభాకర రావు తెలిపారు. గోదావరి ఖని ఏరియా నందు జరిగిన కేంద్ర వర్కింగ్ కమిటీ సమావేశంలో ప్రస్తావించిన పలు అంశాలను ఆయన వివరించారు. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సూచన మేరకు గోదావరి ఖని ఏరియాలో కేంద్ర వర్కింగ్ కమిటీ సమావేశం నిర్వహించిన ఈ సమావేశానికి టీబిజికెయస్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావు ప్రధాన కార్యదర్శి మిరియాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య హాజరైనారని కోల్ బెల్ట్ ఏరియాలో పోటీ చేస్తున్న పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు గెలుపు కోసం ఎలాంటి చర్యలు చేపట్టాలో రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మిక వర్గానికి అందించిన మేలైన ఆర్థిక ప్రయోజనాలు కార్మిక వర్గానికి తెలియ పరచి విస్తృతంగా ప్రచారం చేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు దిశ నిర్దేశం చేసినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీర భద్రయ్య, కృష్ణ, నాగెల్లి పాల్గొన్నారు.

మార్పు దిశగా అడుగులు వేయాలి : బీఎస్పీ

నవతెలంగాణ-పాల్వంచ

మూస ధోరణిలో ఓట్లు వేయకుండా కొత్తగూడెం అభివృద్ధి కోసం మార్పు దిశగా ఓటర్లు అడుగులు వేయాలని బీఎస్పీ కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన కొత్తగూడెం-మన కామేష్ కార్యక్రమంలో భాగంగా ఆయన ఆదివారం పాల్వంచ మండల పరిధిలోని కొత్త సూరారం, పాత సూరారం, రెడ్డిగూడెం, పాండురంగపురం, తవిశలగూడెం గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినూత్న రీతిలో సామిల్లు వద్ద చెట్టు దుంగలను కట్ చేస్తూ, కూలీలతో మాట్లాడారు. సూరారం, పాండురంగపురం చర్చిలో ప్రార్థనల్లో పాల్గొని ప్రచారాన్ని ముమ్మరంగా సాగించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, అసెంబ్లీ మహిళ అధ్యక్షురాలు కెతిని కుమారి, కోలా మల్లికా, యర్రంశెట్టి రాజేశ్వరి, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

అధిష్ఠానం భరోసా కల్పించకపోవడం బాధాకరం

నవతెలంగాణ-మణుగూరు

పినపాక కాంగ్రెస్ టికెట్ ఆశించి బంగపడిన ఆశావాహులకు పార్టీ అధిష్ఠానం నుంచి భరోసా లేకపోవడం బాధాకరమని ఆశావాహులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసేందుకు పినపాక నియోజకవర్గం నుండి సుమారు 17 మంది ఆశావాహులు దరఖాస్తులు చేసుకున్నారు. మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లకు ముందుగా ఊహించినట్లే పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్ లభించింది. ఆది నుండి పార్టీని నమ్ముకుని పని చేసిన వారికి మొండిచేయి లభించిందని ఆశావాహులు ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త అభ్యర్థికి టికెట్టిస్తే గెలుపు నల్లేరు మీద నడకలా ఉండేదని ఆశాభావం వ్యక్తం చేశారు. పినపాక నియోజకవర్గం సమావేశమై చందా సంతోష్ కుమార్, పోలే బోయిన శ్రీవాణి, కాటిబోయిన నాగేశ్వరరావు, గొంది వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నుండి టికెట్ ఆశించిన ఆశావాహులు భవిష్యత్తు కార్యాచరణ పై పార్టీ ముఖ్య నాయకులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అనంతరం వారు వివేకలతో మాట్లాడారు... కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసి ఆస్తులు అమ్ముకొని పనిచేశామని గుర్తు చేశారు. కానీ అధిష్ఠానం తామను సంప్రదించకుండా రెండు నెలల కిందట పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి టికెట్ కేటాయించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

పార్టీలో ఉంటే ఉండండి లేకుంటే వెళ్ళండి అన్నట్లు అధిష్ఠానం వ్యవహ రిస్తుందన్నారు. తమకు మనోధైర్యం కల్పించా లన్నారు. టికెట్ పొందిన నాయకుడి అనుచరులు మండల స్థాయి నాయకులను బెదిరిస్తు న్నారని ఆరోపించారు. ఈ నెల 30 లోపు తమకు భరోసా కలిగించకుంటే ముక్కుమ్మడిగా నిర్ణయాలు తీసుకుంటామన్నారు.

ఆదివాసీ చట్టాల అమలులో రాజకీయ పార్టీల వైఖరి వెల్లడించాలి

- ఆదివాసీ సంఘాల రాష్ట్ర చైర్మెన్ దాట్ల

నవతెలంగాణ-మణుగూరు

ఆదివాసీ చట్టాల అమలులో రాజకీయ పార్టీల వైఖరి వెల్లడించాలని ఆదివాసి సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మెన్ దాట్ల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం తో గూడెం సమ్మక్క-సారక్క గుడి ప్రాంగణంలో జిల్లా కన్వీనర్ వాగబోయిన చంద్రయ్య అధ్యక్షతన జన సమావేశంలో పాల్గొన్న నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆదివాసీలకు త్వరలో జరగబోయే ఎన్నికలు అత్యంత కీలకమని, ముఖ్యంగా ఎన్నికలలో పాల్గొంటున్న రాజకీయ పార్టీలు ఆదివాసీ చట్టాల అమలులో వారి వైఖరిని వెల్లడించాలని అన్నారు. అంతేకాకుండా గ్రామస్తులు వారి గ్రామాల వారిగా సమస్యల పరిష్కారం కోసం అజెండా రూపొందించాలని అన్నారు. ఆదివాసీ పోరాట యోధుల ఫలితంగా వచ్చిన చట్టాలు అమలు జరిగినప్పుడు రాజ్యాంగం ద్వారా వచ్చిన



అవకాశాలకు సార్థకత ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు సరప కోటేశ్వరరావు, ఆదివాసి సేన రాష్ట్ర నాయకులు కొమరం అనిల్ కుమార్, వజ్జా జ్యోతి బస్, ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు వాగబోయిన శ్రీను, పాలవంచ శ్రీను, కోరం కృష్ణ, రమేష్, కలివేటి పవన్, అశ్వపుర జేఏసీ నాయకులు కల్లూరు నరసింహారావు ఇరప వెంకటేశ్వర్లు, కోడి నాగరాజు, సోడే రవికుమార్ దొర, కలం సాంబశివరావు, గనిబోయిన ముత్తయ్య, పూణెం నాగరాజు, నరేష్, కొమరం కోటి, సోలం వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను పెంచాలి

నవతెలంగాణ-మణుగూరు

మణుగూరు సింగరేణి ఏరియా బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను పెంచుకోవాలని డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ జి.వెంకటేశ్వర రెడ్డి కార్మికులను కోరారు. డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ జి.వెంకటేశ్వర రెడ్డి, ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్, సంబంధిత అధికారులతో పీకేఓసి-2 వ్యు పాయింట్, కోల్ బెంచ్, కేసిహెచ్‌పి సందర్శించారు. డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ జి.వెంకటేశ్వర్ రెడ్డి అధికారులతో ఉత్పత్తి ఉత్పాదకత, రవాణా పెంచుకోవలసిన ఆవశ్యకత పై సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. అనంతరం పికెఓసి-2 వ్యూ పాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను, పికేఓసి-4లో కంటిన్యూయస్ మైనర్ యంత్రం పని తీరును, అలాగే కెసిహెచ్‌పి బెల్ట్ ద్వారా బొగ్గు రవాణా తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నర్సిరెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ పీకేసి టి.లక్ష్మీపతి గౌడ్, ప్రాజెక్టు ఇంజనీర్ పికెఓసి వీరభద్రుడు, డిజిఎం కెసిహెచ్‌పి మధన్ నాయక్, ఓసి-2 మేనేజర్ సురేష్, ఓసీ-4 మేనేజర్ డి.శ్రీనివాస్ సీనియర్ సెక్యూరిటీ అధికారి అబ్దుల్ షబీరుద్దీన్ పాల్గొన్నారు.

డెంగ్యూతో గిరిజన బాలుడు మృతి

నవతెలంగాణ-ఆళ్ళపల్లి

మండలంలో డెంగ్యూ మరణాల సంఖ్య ఇటీవల కాలంలో పెరుగుతున్న నేపథ్యంలో డెంగ్యూ బారిన పడి మరో గిరిజన బాలుడు మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని మైలారం గ్రామానికి చెందిన జోగ ప్రేమ్‌కుమార్ (17) గత ఐదు రోజుల క్రితం తన తల్లి కమలకు అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్యం చేయించడానికి కొత్తగూడెం ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అక్కడ తల్లికి వైద్యం అందిస్తున్న క్రమంలో ప్రేమ్‌కుమార్ డెంగ్యూ జ్వరం బారిన పడ్డాడు. అక్కడే గత మూడు రోజులుగా చికిత్స పొందుతుండగా ఆరోగ్య పరిస్థితి విషమించడంతో తండ్రి జోగ బాబు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఓ ప్రైవేట్ ఆసుపత్రికి ఆదివారం తరలించారు. అక్కడి వైద్యులు బాలుడిని పరీక్షించి, చికిత్స అందించే లోపు మృతి చెందినట్లు తెలిపారు.

అవినీతిని తిరస్కరించండి

- విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలలో జీఎం

ఇల్లందు : నవభారత దేశనిర్మాణంలో భాగంగా అవినీతిని తిరస్కరించాలని జీఎం జాన్ ఆనంద్ పిలుపునిచ్చారు. ఏరియాలోని కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో జీఎం మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలను ఈ నెల 30 నుండి నవంబర్ 5 వరకు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవినీతి రహిత నవభారత దేశనిర్మాణంలో భాగంగా సింగరేణిలో విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలను నిర్వహిస్తున్నామని అదేవిధంగా ఈ సంవత్సరం విజిలెన్స్ అవగాహన వారోత్సవాల నినాదం "అవినీతిని తిరస్కరించండిబీ దేశం పట్ల నిబద్ధత కలిగి ఉండండి" అనే నినాదంతో సింగరేణి ముందుకు వెళుతుందని అన్నారు. అలాగే ఉద్యోగులకు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు. అలాగే జెకె ఓసి, కె.ఓసి గనుల్లో మేనేజర్లు, అన్ని విభాగాల్లో విజిలెన్స్ వారోత్సవాలను ప్రారంభిస్తూ అధికారులు, ఉద్యోగులందరూ తేదీ 30న మొదటి షిఫ్ట్‌లో 'పౌరుల సమగ్రతా ప్రతిజ్ఞ' చేసి వ్యాప్తంగా విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలను ప్రారంభిస్తామని తెలిపారు.

ప్రస్తుతం వరిలో యాజమాన్య పద్ధతులు

- కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల సూచనలు

కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రైతులకు సమాచారం మేరకు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో చిరుపొట్ట, పొట్టదశలో ఉన్న వరి పంటలో ఆకు ముడత (తెల్ల, మజ్జిగ తెగులు) ఉధృతి అధికంగా ఉన్నట్లు గమనించినట్లు కృషి విజ్ఞాన శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ ఆకు ముడత పురుగు (తెల్ల, మజ్జిగ తెగులు) లార్వాలు ఆకులని చుట్టుగా చుట్టి లోపల నుండి పత్రహరితాన్ని తింటాయి. కావున కిరణజన్య సంయోగక్రియ తగ్గి పంట దిగుబడి తగ్గిపోయే అవకాశం ఉంది కావున రైతు సోదరులు తగు జాగ్రత్తలు పాటించి ఆకు ముడత పురుగును సకాలంలో నివారించాలని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ వి.లక్ష్మీనారాయణమ్మ, జిల్లా వ్యవసాయ వాతావరణ విభాగం పర్యవేక్షకులు ఎం. సుమన్ తెలియజేశారు.

కొమరం భీంకు ఘన నివాళులు

పినపాక : పినపాక మండల వ్యాప్తంగా కొమరం భీం వర్ధంతిని పురస్కరించుకొని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం కొమరం భీం విగ్రహాలు, చిత్ర పటాలకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు మడివి రమేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దుబ్బ గోవర్ధన్, నరసింహ రావు, రమేష్, రాము, వాసు, శంకర్, చందు, పలువురు పాల్గొన్నారు.

టేకులపల్లి : కొమరం భీం విగ్రహాలకు పూలమాలలు ఏఐడబ్ల్యుసీపీ నాయకులు మెట్ల పాపయ్య ఆధ్వర్యంలో ఆదివారం పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జాతీయ కో కన్వీనర్ కల్తి సత్యనారాయణ, ఏఐడబ్ల్యుసీపీ నాయకులు బుగ్గ రామనాథం, లక్ష్మీనారాయణ, రాం బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-టేకులపల్లి



మండలంలోని ఉమ్మడి గొల్లపల్లి గ్రామపంచాయతీకి చెందిన 200 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ సమక్షంలో చేరినట్లు ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్, నునావత్ బాలాజీ, మాలోత్ పూల్ సింగ్, బానోత్ రాజా, ఇస్లావత్ సాయి, వంశీ, పృధ్వి నరేందర్, బుర్రి వెంకటేష్, వాసు, బానోత్ శంకర్, శ్రీశైలం, మాన్ కిషన్, హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

నేను మీ బిడ్డను.. మరోసారి ఆశీర్వదించండి

● ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ-కూసుమంచి



నేను మీ ఇంటి బిడ్డను.. రానున్న ఎన్నికల్లో మీరందరూ ఆశీర్వదించి ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించాలని బీఆర్ఎస్ పాలేరు ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి కోరారు. ఆదివార ఆయన ఎన్నికల ప్రచాచాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మునిగేపల్లి, అగ్రహారం, నేలపట్ల, కొక్యతండా, గిట్టుసింగారం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా మండలంలోని రాజుపేట స్వగ్రామంలో తల్లిదండ్రులు నర్సింహరెడ్డి-మోహినిదేవి, సోదరుడు జితేందర్‌రెడ్డి సమాదులకు నమస్కారించి, కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించి ఎన్నికల ప్రచారంకు బయల్దేరారు. ఈ సందర్భంగా ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ గత ఐదు ఏళ్ల నుంచి మీరందరు నన్ను చూస్తున్నారు. ఆరోజు చెప్పిన మీకు 24 గంటలు అందుబాటులో ఉంటాను అన్ని, నేను చెప్పినట్లు కచ్చితంగా 24 గంటలు మీ అందరికీ ఫోన్‌లో కావచ్చు, పర్సనల్‌గా కావచ్చు కూసుమంచిలో ఎప్పుడు అందుబాటులో నేను, మా కుటుంబ సభ్యులు అందుబాటులో ఉంటున్నాం. ఎవరికి ఇబ్బంది వచ్చినా కచ్చితంగా మీ ఇంట్లో పెద్దదిక్కుల మీ సేవ చేశా. బయటి వాళ్ల వచ్చి మేము అది చేస్తాం, ఇది చేస్తాం, అని మీకు మాయమాటలు చెప్తున్నారు. మోసపోకండి. వేరే వాళ్ళ మాటలు నమ్మకండి, మీ బిడ్డనైన నన్ను మరొకసారి మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ శ్రీనివాస్‌నాయక్, జెడ్పీటీసీ సభ్యురాలు ఇంటూరి బేబీశేఖర్, వైఎస్ ఎంపీపీ కంచర్ల పద్మా వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రజెండాను అసెంబ్లీకి పంపాలి

● దగాకోరు కేసీఆర్‌కు ఇవి చివరి గడియలు ● అసెంబ్లీ ఎన్నికల్లో కమ్యూనిస్టుల సత్తా చాటుదాం ● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

నవతెలంగాణ-కొత్తగూడెం



సబ్బండ వర్గాల గొంతుకను చట్టసభల్లో వినిపించేది ఎర్రజెండా ప్రజా ప్రతినిధులేనని, ఈ ఎర్ర జెండాను చట్టసభకు పంపాల్సిన భాధ్యతను అన్ని వర్గాల ప్రజలు స్వీకరించాల్సిన అవసరం ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సీపీఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో ఆదివారం జరిగిన సీపీఐ భద్రాది జిల్లా, ఖమ్మం జిల్లాల ఉమ్మడి కార్యవర్గ సమావేశం, కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. గడిచిన పదేళ్ళ కాలంలో రాష్ట్రంలో విచ్చలవిడి పాలన సాగిందని, పేదల పక్షాన గొంతు విప్పే నాదుడే కరువయ్యాడన్నారు. మంద బలంతో అరకొరగా ఉన్న ప్రతిపక్షాల గొంతు నొక్కి ప్రజలకు తీరని అన్యాయం చేశారన్నారు. కుర్చీని పదిలం చేసుకునేందుకు ఇబ్బడి ముబ్బడిగా సంక్షేమ పథకాల పేరుతో మ్యానిఫెస్టో విడుదల చేశారని, గత రెండు పర్యాయాల పాలనలో సంక్షేమ పథకాల అమలులో చతికలబడిన కేసీఆర్ ప్రభుత్వం మరోసారి ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కెందుకు కుట్ర చేస్తున్నారన్నారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు మాట్లాడుతూ దళిత ముఖ్యమంత్రి హామీ మొదలు దళితబంధు వరకు దళితవర్గాలను మోసం చేస్తూనే కేసీఆర్ పాలన సాగిందని, గృహలక్ష్మి పథకమంటూ ప్రవేశపెట్టి మరో మోసానికి తెరలేపాడని విమర్శించారు. కేసీఆర్ ప్రవేశపెట్టి ఏ పథకమూ అర్హులైన పేదల దరిచేరలేదని, కేవలం గులాబీ దండు జేబులు నింపడానికే పథకాలు ఉపయోగపడ్డాయని ఆరోపించారు. కాశాయ పార్టీతో అంతర్గత ఒప్పందం చేసుకొని కమ్యూనిస్టులను దూరం చేసుకున్నాడని ఇదే కేసీఆర్ పతనానికి నాంది కానుందని, ఈ దాగాకోరు కేసీఆర్‌కు ఇవి చివరి గడియలేనని, డిసెంబర్ 3 తర్వాత కేసీఆర్ ఫామ్ హౌజ్‌కు పరిమితం కావడం ఖాయమన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి గెలిసేది కమ్యూనిస్టు పార్టీనేనని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఇతర నియోజకవర్గాల్లో కమ్యూనిస్టుల పాత్రే కీలకం కానుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీపీఐ భద్రాది, ఖమ్మం జిల్లా కార్యదర్శులు ఎస్ కె.సాబీర్ పాషా, పోటు ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య, మహ్మద్ మౌలానా, దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు మిర్యాల రంగయ్య, మున్నా లక్ష్మి కుమారి, బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, కల్లూరి వెంకటేశ్వర రావు, కె.సారయ్య, ముత్యాల విశ్వనాధం, నరాటి ప్రసాద్, జితేందర్ రెడ్డి, ఎర్రబాబు, జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, ఎస్.కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదమ్ముల ఘర్షణ..!

తమ్ముడు మృతి , అన్నకు గాయాలు

నవతెలంగాణ-బోనకల్



మద్యం మత్తులో ఇద్దరు అన్నదమ్ముళ్ల శనివారం రాత్రి ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో తమ్ముడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బోనకల్ గ్రామానికి చెందిన జంపాల గణేష్, జంపాల మణికంఠ (25) స్వయానా అన్నదమ్ములు. గణేష్‌కు వివాహం అయింది. ఇతనికి భార్య మహేశ్వరి, కుమార్తె జస్విని ఉన్నారు. మణికంఠకు ఇంకా వివాహం జరగలేదు. ఇద్దరు బార్బర్ షాపు నిర్వహించుకుంటున్నారు. అప్పుడప్పుడు వ్యవసాయ కూలి పనులకు కూడా వెళ్తున్నారు. మణికంఠ, గణేష్ నిత్యం మద్యం ప్రియులు. మద్యం మత్తులో నిత్యం ఘర్షణ పడుతుంటారు. ఈ క్రమంలో గణేష్ నిత్యం మద్యం మత్తులో భార్య పిల్లలను విపరీతంగా కొడుతూ వేధింపులకు గురి చేస్తున్నాడు. భర్త వేధింపులు తట్టుకోలేక భార్య తన కుమార్తెను తీసుకొని ఖమ్మంలో గత నాలుగేళ్లుగా నివాసము ఉంటుంది. వీరి వేధింపులు తాళలేక తల్లి రేణుక కూడా ఇల్లు వదిలి మండల కేంద్రంలో గల దివ్యదయాల్ వృద్ధాశ్రమంలో పని చేసుకుంటూ అక్కడే ఉంటుంది. ఇద్దరు అన్నదమ్ములే సొంత ఇంట్లో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో శనివారం రాత్రి తమ ఇంటి డాబాపై పడుకున్నారు. మద్యం మత్తులో ఇద్దరు ఘర్షణ పడ్డారని తెలిపారు. ఈ ఘర్షణలో తీవ్ర గాయాలు పాలైన మణికంఠ మృతి చెందాడు. గణేష్‌కు గాయాలయ్యాయి. అయితే ఇది ఇలా ఉండగా మణికంఠకు ఫిట్స్ ఉన్నాయని, దాని వల్లనే డాబాపై నుంచి కింద పడిపోవడంతో చనిపోయాడని గణేష్, తల్లి రేణుక అంటున్నారు. కాని స్థానికుల మాత్రం అర్ధరాత్రి సమయంలో ఇరువురు కొట్టుకున్నారని చెబుతున్నారు.

ఎంపీ నామ విస్తృత పర్యటన

పలు కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-చింతకాని

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం చింతకాని మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి, పలు కుటుంబాలను పరామర్శిం చారు. ఈ సందర్భంగా అనంతసాగర్ గ్రామంలో కనపర్తి వెంకటేశ్వర్లు తల్లి లక్ష్మీబాయమ్మ మృతి చెందగా , ఆదివారం జరిగిన పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూల మాలవేసి సంతాపం తెలిపి , ఘనంగా నివాళులర్పించారు .కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. తిమ్మినేనిపాలెం గ్రామంలో టిఆర్ఎస్ నాయకులు దమ్మాలపాటి జగన్ మోహన్ రావు తల్లి అనసూయమ్మ మృతి చెందగా, భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి, సంతాపం తెలిపి, నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెండ్యాల పుల్లయ్య, వైస్ ఎంపీపీ హనుమంతరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంకాయలపాటి వెంకట లచ్చయ్య, అనంతసాగర్ గ్రామ సర్పంచ్ నూతలపాటి మంగతాయమ్మ, నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

తుమ్మల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం నగరంలోని స్థానిక 35 వ డివిజన్ నుండి పలువురు నాయకులు ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. బాలిని శ్రీనివాస్, కళ్లెం జాన్‌రెడ్డి, మట్టా శ్రీనివాసరెడ్డి, వల్లూరి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పెరిక సంఘం జిల్లా అధ్యక్షుల గజ్వేల్ సత్యనారాయణ, ముత్తినేని రత్నాకర్, బొడిమ విజయ్, సోమిశెట్టి రాధా శేఖర్, కారే నాగేశ్వరరావు, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బస్వా వీరబాబుతో పాటు మరో 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని తుమ్మల హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కమర్తపు మురళి, సాధు రమేష్‌రెడ్డి, యర్రం బాలగంగాధర్ తిలక్, రుడావత్ రమాదేవి, జంగం భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

మాతృభూమికి సేవ చేసే అవకాశం రావడం నా అదృష్టం

తానా సభ్యులు సామినేని రవి

నవతెలంగాణ-ఖమ్మం



తానా ఫౌండేషన్, సామినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అనేక సేవా కార్యక్రమాలను నిర్వ హించారు. మధిర మండలం మాటూరుపేటలో ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీటి అందించేందుకు రెండు లక్షల రూపాయలతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం సామినేని రాధమ్మ జ్ఞాపకార్థం ఖమ్మం రోటరీ లింబ్ సెంటర్ లో తానా ట్రస్టీ సామినేని రవి ఆధ్వర్యంలో రోటరీ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న నిరుపేదలైన ఆరుగురు బాలికలకు సైకిల్ అందించారు. అనంతరం రోటరీ లింబ్ సెంటర్‌లో పదిమంది వికలాంగులకు కృత్రిమ పాదాలను ఆరుగురు మహిళలకు స్వయం సమృద్ధిని సాధించేందుకు కుట్టుమిషన్లను ముగ్గురు పేద విద్యార్థులకు ఒక్కొక్కటి 55వేల రూపాయల విలువ చేసే లాప్టాప్‌లను, ఇద్దరు వికలాంగ మహిళలకు ఒక్కొక్కటి లక్షా పదివేల రూపయల విలువైన యాక్టివా బండ్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత ఆశయాలతో చదువుకునే ఆడపిల్లల చదువుకు పేదరికం అడ్డు కాకూడదని, ఆ ఉన్నత చదువులు చదివే ఆడపిల్లలకు తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఖమ్మంలోనే పుట్టి పెరిగిన తనకు విదేశాలలో ఉద్యోగం చేసే అవకాశం రావడం ఒక అదృష్టం అయితే మాతృదేశానికి అవసరమైన నిరుపేదలకు తానా ద్వారా సామినేని ఫౌండేషన్ ద్వారా సహాయం చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోతుకూరి మధు, సామినేని నాగేశ్వరరావు, మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు కురివెళ్ల ప్రవీణ్, తానా సభ్యులు యార్లగడ్డ శశాంక్, ప్రవీణ్ అంకం, రోటరీ అధ్యక్షులు దానయ్య, బండి నాగేశ్వరరావు, పసుమర్తి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురు చేరిక

నవతెలంగాణ-ఖమ్మం

నగరంలోని 15 వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ, సైదుబాబు, సంక్రాంతి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పుట్టకోట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు అనుబోతు నాగేశ్వరరావు, ఇరకనబోయిన నాగేశ్వరరావు, షేక్ యాకుబ్ పాషా, చల్లా సురేష్‌తో సహా 100 మంది కార్యకర్తలు మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ములకలపల్లిలో పోలీసు కవాతు

నవతెలంగాణ-ములకలపల్లి

మండలంలో పాల్వంచ డీఎస్పీ వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం పోలీసు కవాతు నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం మండలంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వివిధ సంఘాల నాయకులు ఎన్నికలు అయ్యేంతవరకు సమావేశాలు, సభలు, ర్యాలీలు చేయవద్దని సూచించారు. సమావేశాలు, సభలు, ర్యాలీల కోసం పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. పోలీసు కవాతులో అశ్వారావుపేట సీఐ కరుణాకర్, ములకలపల్లి, దమ్మపేట, అశ్వారావుపేట ఎస్సైలు సాయికిషోర్‌రెడ్డి, రవికుమార్, శ్రీకాంత్, కేంద్ర పోలీసు బలగాలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వైరా నియోజవర్గంలో పార్టీ పటిష్టానికి పని చేశా

● హామీలను అమలు చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

● కాంగ్రెస్ నేత రాందాస్‌నాయక్

నవతెలంగాణ-కారేపల్లి



వైరా నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టానికి 10 ఏండ్లుగా పని చేస్తున్నానని, ఎవరికీ ఏ కష్టం, నష్టమొచ్చిన వెంటనే వెళ్ళి వారికి అండగా నిలిచానని టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. ఆదివారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ కష్టించిన పని చేసిన తనకు వైరా సీటును కాంగ్రెస్ అధిష్టానం ఇస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కేసీఆర్ మాయ మాటలను నమ్మి తెలంగాణ ప్రజలకు పట్టం కడితే అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. పథకాల పేరుతో ప్రజలను బురిడి కొట్టించటమే కేసీఆర్ కుటుంబానికి వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. ఆరు గ్యారంటీ పథకాలతో కాంగ్రెస్ ప్రజలకు ముందుకు వచ్చిందని, వాటికి ప్రజలలో విశేష స్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ), సొసైటీ డైరక్టర్ బానోత్ హీరాలాల్, నాయకులు దారావత్ వినోద్, తాజుద్దీన్, గుగులోత్ భీముడు, తోటకూరి రాంబాబు, బానోత్ రాంచందర్, హచ్చు, బాబు, పాల్గొన్నారు.

నేలకొండపల్లిలో పొంగులేటి మాధురి విస్తృత ప్రచారం

నవతెలంగాణ-నేలకొండపల్లి



మండలంలోని కొత్తూరు, మండ్రాజుపల్లి గ్రామాలలో గడపగడప కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సతీమణి పొంగులేటి మాధురి విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం చేసే ఆరు గ్యారెంటీ కార్డుల గురించి వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై పుష్పగుచ్చాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లూరి భద్రయ్య, తాటికొండ కన్నయ్య, కొమ్మరగిరి హనుమంతరావు, నెల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను కలిసిన మండల నాయకత్వం

నవతెలంగాణ-చంద్రుగొండ

తెలంగాణ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపుమేరకు సిర్పూర్ కాగజ్ నగర్ లోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన చంద్రుగొండ బహుజన్ సమాజ్ పార్టీమండల అధ్యక్షుడు ఇనుముల పిచ్చయ్య, ప్రధాన కార్యదర్శి కుక్క ముడి చంటి, ఉపాధ్యక్షుడు చాపల మడుగు నవీన్ కలిశారు.

c m y k